



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
ఆదివారం 28 సెప్టెంబర్ 2025 పేజీలు 12

## మల్కాజిగిరిలో...దశల వారీగా
# ఆర్‌యుబీ, ఆర్‌ఓబీల నిర్మాణం

- నేను కేంద్ర మంత్రితో మాట్లాడా...నా కృషితోనే ఆర్‌యుబీ, ఆర్ ఓబీ నిర్మాణానికి నిధులు మంజూరు
- ఇందులో రాష్ట్ర బడ్జెట్ నిల్... నూటికి నూరు శాతం రైల్వే బోర్డ్ నిధులతోనే ఆర్‌యుబీ, ఆర్‌ఓబీ, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మాణ పనులు
- 2026 ఫిబ్రవరిలో రైల్వే శాఖ మంత్రితో భూమి పూజ
- మీడియా సమావేశంలో ఎంపీ ఈటల రాజేందర్ వెల్లడి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో రాష్ట్ర ప్రభుత్వం కాంట్రిబ్యూషన్ లేకుండా నూటికి నూరు శాతం రైల్వే బోర్డ్ నిధులతోనే ఆర్ యుబీ, ఆర్ ఓబీ, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మాణ పనులు అతి త్వరలో ప్రారంభం కాబోతున్నాయని పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ తెలిపారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో కేంద్ర మంత్రితో ఆర్ యుబీ, ఆర్ ఓబీ పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్స వాలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. శనివారం ఆయన మల్కాజిగిరిలో బీజేపీ కార్పొరేటర్లు నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మిగతా 2లో

## మల్లేపల్లిలోని ప్రభుత్వ ఐ.టి.ఐ.ప్రాంగణంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి

- తెలంగాణ పునర్ నిర్మాణంలో యువతకు భాగస్వామ్యం కల్పించాలి
- 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దాలి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌:
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొట్ట మొదట 1956లో ప్రభుత్వ ఐ.టి.ఐ.లను ప్రారంభించడం జరిగిందని, మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక నైపుణ్యాన్ని అందించాన్న ఆలోచన గత ప్రభుత్వాలు చేయలేదని,కోర్సులను అప్‌గ్రేడ్ చేయకపోవడంతో కాల క్రమేణ ఐ.టి.ఐ.లు నిర్వీర్యమయ్యావని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ పునర్ నిర్మాణంలో యువత భాగస్వామ్యం కావాలని,2047 నాటికి మూడు ట్రిలియన్ డార్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దాలని రాష్ట్ర ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. శనివారం మల్లేపల్లి ఐ.టి.ఐ. ప్రాంగణంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్,ఐదు కేంద్రాలను రాష్ట్ర ముఖ్యమంత్రి విచ్చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 65 ఏ.టి.సి.లను పూర్తి చేశామని,మరో 51 ఏ.టి.సి.లను మంజూరు చేశామని, ఏడాదిలోగా 51 ఏటిసిల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. నైపుణ్యం లేకపోతే సర్టిఫికేట్లు ఏందుకు ఉపయో గపడవని,యువతకు నైపుణ్యం అందించాలన్న లక్ష్యంతోనే, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని,మట్టిలో మాణిక్యాలను వెలికి తీయాలని,యువతకు నైపుణ్యంగా అందించాలన్నదే తమ ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. చదువు ఒక్కటే మీ తలరాతను మారుస్తుందని,మీ తలరాతలు మారాలంటే అది మీ చేతుల్లోనే ఉందన్నారు. మిగతా 2లో

## జిహెచ్ఎంసి పరిధిలో ఇండ్లు లేని పేదలకు ఇండ్లు నిర్మించాలన్న మా ప్రభుత్వం ఆలోచన చేస్తుంది

### మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్





హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఇండ్లు లేని పేద కుటుంబాలకు ఇండ్లు నిర్మించాలన్న ఆలోచన మా ప్రభుత్వం చేస్తుందనీ మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ లు తెలిపారు.సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం రసూల్ పుర జగదీష్ నగర్ కాలని లోని నారాయణ జోపిడి సంఘం వద్ద 22 కోట్ల 32 లక్షల రూపాయల వ్యయంతో 5 బ్లాక్ లుగా నిర్మించిన 288 డబుల్ బెడ్ రూం ఇండ్ల ప్రాజెక్టు ను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ లు ప్రారంభించారు.
తిరుమలగిరి పరిధిలో గాంధీ నగర్ లో 47 మంది లబ్ధిదారులు ,శ్రీరామ్ నగర్ లో 9 మంది లబ్ధిదారులు , సికింద్రాబాద్ పరిధిలో నారాయణ జోపిడి వద్ద 288 మొత్తం 344 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూం పట్టాలు మంత్రులు పంపిణీ చేశారు. మిగతా 2లో

## ఆక్రమణలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు : ఎమ్మెల్యే గాంధీ



కొండాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మసీదు బండ లోని ప్రభుపాద లే ఔట్ కాలనీలోని వరద నీటి కాలువలు అడ్డంగా అపర్ణ కన్స్ట్రక్షన్ గోడ కట్టడంతో వరద నీరు ప్రవాహం సరిగా వెళ్లక కాలనీలు ముంపు కు గురవుతున్నాయి. ఈ క్రమంలో శనివారం సంఘటన స్థలాన్ని ఎమ్మెల్యే గాంధీ పరిశీలించి నాల ప్రవాహానికి అడ్డుగా ఉన్న గోడ తొలగింపు పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ కాలనీలో నెలకొన్న ఎన్నో ఏండ్ల సమస్య నేటి తో తీరుతుందని, వర్షం పడిన ప్రతిసారి కాలనీ ముంపుకు గురవుతుందని అన్నారు.అపర్ణ కన్స్ట్రక్షన్ వారు చేసిన నిర్వాహకం తో వరద నీరు బయటకు వెళ్లకుండా అడ్డుగా గోడ కట్టడంతో వరద నీరు వెనక్కి వచ్చి కాలనీలు ముంపుకు గురవుతున్నాయని, అపర్ణ వాళ్ళు ఎక్కడ ఉంటే అక్కడ చుట్టపక్కల కాలనీ వాళ్లకు ఇబ్బందులు తప్పట్లేదు అన్నారు. మిగతా 2లో

## మల్కాజిగిరిలో...దశల వారీగా

# ఆర్‌యుబీ, ఆర్‌ఓబీల నిర్మాణం



**మొదటిపేజీ తరువాయి...** అంతకు ముందు ఆయన రైల్వే అధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లా డుతూ.. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజక వర్గంలోని అనేక ప్రాంతాల్లో దశాబ్దాల కాలం గా అపరిష్కృతంగా ఉన్న ఆర్ యుబీ, ఆర్ ఓబీ సమస్యలపై తాను పార్లమెంట్ లో మాట్లాడి, కేంద్ర మంత్రిని కలిసి ఈ పనులు కోసం నిధులు తీసుకొని వస్తున్నానని తెలిపారు. ఈ ప్రాంతంలో అనేక రైల్వే లైన్లు ఉండడం వల్ల ట్రాఫిక్ జామ్ తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ట్రాఫిక్ కష్టాలు తీర్చేందుకు గత సంవత్సరం కాలంగా తాను చేస్తున్న కృషి, కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం సహాకారం వల్ల 12 ఆర్ యుబీ, ఆర్ ఓబీ ల నిర్మాణానికి మార్గం సుగ మం అయిందన్నారు. వచ్చే ఫిబ్రవరిలో కేంద్ర మంత్రిని తీసుకువచ్చి ఈ పనులకు శంకు స్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయిస్తానని చెప్పారు. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజ కవర్గంలోని మచ్చబొల్లారం, సుచిత్ర, అమ్ము గూడ, ఆర్ కె పురం, వాజ్ పేయినగర్, కాకతీ యనగర్, వినాయక్ నగర్, తుర్కపల్లి, కొంప ల్లి, సఫిల్ గూడ, గౌతంనగర్, గిర్మాపూర్, గౌడవెల్లి, అయోధ్య క్రాస్ రోడ్, గుండ్లపోచం పల్లి, బొల్లారం గేట్, దమ్మగూడ, మేడ్చల్, వెంకటాపురంలలో నిర్మించే ఆర్ యుబీ, ఆర్ ఓబీల గురించి అధికారులతో ఈరోజు కూడా తాను సుదీర్ఘంగా సమీక్ష చేశానని ఆయన చెప్పారు. ఒకే ప్రాంతంలో ఎక్కువ బ్రిడ్జిలు ఒకే సారి మొదలు పెడితే ట్రాఫిక్ కష్టాలు ఇంకా పెరుగుతాయి కాబట్టి, ఒక దాని తరువాత ఒకటి నిర్మాణం చేపట్టాలని అధికారులకు సూచించానని ఎంపీ ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు. కాంట్రాక్టర్ కి కూడా స్పష్టమైన నిబంధనలు పెట్టి సంవత్సరం లోపు ఈ పనులు పూర్తి చేసేలా చూడాలని కోరానని చెప్పారు. ఫతే నగర్ వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి కూలిపోయింది. దాని నిర్మాణం చేయాలని కోరగా అది ఆర్ అండ్ బీ కిందకు వస్తుందని రైల్వే అధికారులు తెలిపారు. సమన్వయం చేసుకొని త్వరగా ఈ సమస్యను కూడా పరిష్కరించాలని, సుచిత్ర, ఆనంద్ బాగ్ లో ఎంఎంటీఎస్ స్టాప్ లు ఏర్పాటు చేయాలని కోరామన్నారు. ఎంఎంటీఎస్ ట్రైన్ల సంఖ్య, ఫ్రీక్వెన్సీ కూడా పెంచాలని, రాయలసీమ ఎక్స్ ప్రెస్ ట్రైన్ బొల్లారం స్టేషన్ లో స్టాప్ ఏర్పాటు చేయాలని కోరినట్లు చెప్పారు. హుజూరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలోని ఉప్పల్ లో నిర్మించిన ఆర్ ఓబీ అక్టోబర్ 15 నుండి అందు బాటులోకి రానుందని ఈ సందర్భంగా అధికారులు తెలియజేశారని ఎంపీ తెలిపారు. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఎక్కువ ఉన్న సమస్య ఆర్ యుబీ, ఆర్ ఓబీ సమస్య. సంవత్సర కాలంగా ఈ సమస్యలను పర్య వేక్షిస్తున్నానని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కాంట్రిబ్యూషన్ లేకుండానే 100% రైల్వే డబ్బులుతోనే ఆర్ యుబీ, ఆర్ ఓబీ ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రితో మీటింగ్ పెట్టి వారిని ఒప్పించి నాలుగు ఐదు రివ్యూ మీటింగ్ లు చేసానని ఆయన చెప్పారు. ఈ రివ్యూ మీటింగ్ లలో

వాజ్ పేయి నగర్, సఫిల్ గూడ, దమ్మాయి గూడ, మేడ్చల్, గుండ్ల పోచంపల్లి, బొల్లారం, అల్వాల్, వెంకటాపురం ప్రాంతాలలో ఆర్ యుబీ, ఆర్ ఓబీ ల నిర్మాణానికి ఈ సంవ త్సర కాలంలో తన కృషి, పట్టుదల, చేసిన ప్రయత్నాలు ఫలించాయన్నారు.తద్వారా ఈ సమస్యల పరిష్కారం ఒక కొలిక్కి వచ్చిందని తెలిపారు. 2026 ఫిబ్రవరిలో రైల్వే శాఖ మంత్రిని తీసుకొచ్చి వీటికి భూమి పూజ చేస్తామని చెప్పారు. మల్కాజ్గిరి, మేడ్చల్ రైల్వే స్టేషన్ లలో పునరుద్ధరీకరణ పనులు వేగంగా జరుగుతున్నాయని, అవి కూడా పూర్తి చేసి మరికొన్ని రైల్వే స్టేషన్లలలో కూడా సౌకర్యాలు పెంచుకునే ప్రయత్నం తాను చేస్తున్నానని వెల్లడించారు. ఎంఎంటీఎస్ రైల్వే లైన్ వేసిన తర్వాత రెగ్యులర్ ట్రైన్స్ లేకపోవడం, సమయం ఎక్కువ పట్టడం వల్ల ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని, రెగ్యులర్ టైం కు ట్రైన్ వస్తుంది అనే భావన కల్పిస్తే ప్రజలకు సౌకర్యంగా ఉండే ఆస్కారం ఉంటుందన్నారు. ఫతేనగర్, సనత్ నగర్ ఇలా కొన్ని ప్రాంతాలలో పనుల కోసం రైల్వే ట్రాక్లు దాటి పదుల సంఖ్యలో ప్రజలు చని పోతున్నారు. ఈ హైదరాబాద్ నగరంలో ఎక్కడైతే ఇలాంటి యాక్సిడెంట్లు జరుగు తున్నాయో, అక్కడ ఫుట్ ఓవర్ బ్రిడ్జి లేదా చిన్న చిన్న అండర్పాస్ లు ఏర్పాటు చేయా లని కోరానని ఎంపీ తెలిపారు. దీనికి వారు సానుకూలంగా స్పందించారు. హైదరాబాద్ లో ట్రాఫిక్ సమస్య వల్ల ప్రజలు అలసి పోతు న్నారు. గేట్లు లేని రైల్వే వ్యవస్థ ఉండాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఆర్ యుబీ, ఆర్ ఓబీల నిర్మాణం వల్ల చాలా వరకు ట్రాఫిక్ సమస్య నుంచి ప్రజలకు

ఉపశమనం కలుగుతుందన్నారు. అవసర మైతే డిఫెన్స్ మినిస్టర్ తో మాట్లాడి కంటో న్మెంట్ లో కొంత జాగా తీసుకొని ప్రయా ణికులకు ఇబ్బంది లేని పరిస్థితి క్రియేట్ చేయాలని భావిస్తున్నానని చెప్పారు. ఈ సమావేశంలో జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ, డీజీఎం కోట్ల ఉదయనాథ్ , సికింద్రా బాద్ డీఆర్ఎం గోపాలకృష్ణ , హైదరాబాద్ డీఆర్ఎం సంతోష్ కుమార్, కంటోన్మెంట్ బోర్డు మెంబెర్ నర్మదా మల్లికార్జున్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీకే మహేష్ ముదిరాజ్, సీనియర్ నేత వడ్డీ సుబ్బారావు, మాజీ చైర్మన్ ఎం.బాల్ లింగం, మల్కాజిగిరి, వినాయక్ నగర్ డివిజన్ ల కార్పొరేటర్లు శ్రవణ్, క్యానం రాజ్యలక్ష్మి, గున్నాల సునీత శేఖర్ యాదవ్, , గౌలీకర్ ఆనంద్, బక్క నాగరాజు, చింతకుంట విఠోభా, ఓం ప్రకాష్, విక్రమ్ రెడ్డి, మాణిక్ రెడ్డి,రెవిన్యూ, జీహెచ్ఎంసీ అధికారులు, బీజేపీ నేతలు పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి పరిధిలో ఇండ్లు లేని పేదలకు ఇండ్లు నిర్మించాలన్న మా ప్రభుత్వం ఆలోచన చేస్తుంది

**మొదటిపేజీ తరువాయి...** కార్యక్రమంలో పాల్గొన్న పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్,కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ,డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత, కంటోన్మెంట్ బోర్డు మెంబర్ నర్మదా, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, హౌసింగ్ పీడీ గౌతం, కలెక్టర్ దాసరి హరిచందన లు పాల్గొన్నారు.

మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... రసూల్ పురలో మొండి గోడలతో వదిలేసిన డబుల్ బెడ్రూమ్ ఇండ్ల విషయాన్ని నా దృష్టికి తీసుకొచ్చినప్పుడు 6,7 నెలల్లో పూర్తి చేసి ఇస్తామని గతంలో నేను హామీ ఇచ్చాను. ఆ హామీ మేరకు ప్రణాళికా బద్ధంగా, యుద్ధ ప్రాతిపదికన ఆ ఇండ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేశామన్నారు.

పేదవారి ఆత్మ గౌరవానికి ప్రతీకైన సొంతింటిని ఇవ్వాలనేదే ఈ ప్రభుత్వం లక్ష్యం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామనీ మంత్రి తెలిపారు.

జిహెచ్ఎంసి పరిధిలో అర్హులైన వారికి వారున్న చోటనే అపార్ట్ మెంట్ల మాదిరిగా ఇందిరమ్మ ఇండ్లు కట్టించాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉంది. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్రూమ్ ఇండ్లను కూడా త్వరలోనే పూర్తి చేసి పేదలకు అందిస్తాం. కంటోన్మెంట్ ప్రజలకు ప్రభుత్వం త్వరలోనే శుభవార్త చెబుతుంది. స్థానిక ప్రజలు, ప్రజా ప్రతినిధులు కోరినట్టుగా గతంలో పేదల కోసం కట్టించిన అపార్ట్ మెంట్లకు మరమ్మతులు చేయిస్తామన్నారు.

కంటోన్మెంట్ ఏరియాలో ఇండ్లు కట్టుకున్న పేదలను ఆర్మీ అధికారులు ఇబ్బంది పెట్టకుండా స్థానిక ఎం.పి. ఈటెల రాజేందర్ గారు కేంద్ర ప్రభుత్వం నుంచి ఆదేశాలు తేవాలని కోరుతున్నానని అన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.... గతంలో ప్రారంభించిన డబుల్ బెడ్ రూం నిధుల కొరత తో పెండింగ్ లో ఉంటే మా ప్రభుత్వం నిధులు కేటాయించి డబుల్ బెడ్ రూం ఇళ్ల ను పూర్తి చేసిందన్నారు.

ఈరోజు వారు గృహ ప్రవేశం చేసుకున్నారు..వారికి శుభాకాంక్షలు..గత 10 సంవత్సరాల్లో డబుల్ బెడ్ రూం లు ఇవ్వలేదు.. ప్రజలు ఎంతో ఆశగా ఎదురు



చూశారు

ప్రజా పాలన ప్రభుత్వం లో ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం..గ్రామాల్లో పెద్ద ఎత్తున పనులు పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు జరుగుతున్నాయనీ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు

హైదరాబాద్ లో ఇళ్ల నిర్మాణం ఎలా చేపట్టాలనే దానిపై ముఖ్యమంత్రి గారు ,హైదరాబాద్ ఇంచార్జి మంత్రి గా నేను ,హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు చర్చిస్తున్నాం.. వారు నివసించే ప్రాంతంలోనే ఇళ్లు నిర్మించాలనే ప్రణాళికలు వేస్తున్నామన్నారు.

పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కేంద్ర ప్రభుత్వం తో మాట్లాడి కంటోన్మెంట్ స్థలాలు ఇస్తే పేదలకు ఇళ్లు నిర్మించి ఇస్తాం. హైదరాబాద్ లో స్లమ్స్ ,గుడిసెలు ఇల్లు లేని వారికి .. అక్కడ ఉన్న స్థలాలు ఇస్తే మొదటి ప్రాధాన్యత కల్పించి ఇల్లు నిర్మిస్తామన్నారు.

ఇందిరమ్మ ఇళ్లతో పాటు కొత్తగా రేషన్ కార్డులు ఇస్తున్నామని మంత్రి తెలిపారు.

హైదరాబాద్ లో 60 వేల రేషన్ కార్డులు పంపిణీ చేశాం...ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పునసన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం..200 యూనిట్ల ఉచిత విద్యుత్..500 కి గ్యాస్ అందిస్తున్నామన్నారు.

నారాయణ జోపిడి వద్ద ఏర్పాటు అయిన డబుల్ బెడ్ రూం ఇళ్ల కాలని ఆదర్శం కావాలన్నారు.

## మల్లేపల్లిలోని ప్రభుత్వ ఐ.టి.ఐ.ప్రాంగణంలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి



**మొదటిపేజీ తరువాయి...** ప్రభుత్వం అందిస్తున్న అవకాశాన్ని ఉపయోగించుకుని,సాంకేతిక నైపుణ్యాన్ని పెంచుకోవాలని, డ్రగ్స్, గంజాయి ఈ సమాజానికి పట్టిన చీడఅని, వ్యసనాలకు యువత దీనికి బానిస కాకుండా, తల్లిదండ్రులకు బాధకు చేయవద్దని ఆయన హితవు పలికారు. ఏ.టి.సి.లో చదివే విద్యార్థులకు ప్రతి నెలా రెండు వేల స్కాలర్‌షిప్ అందించేలా ఆర్థిక మంత్రిని ఒప్పించాలని రాష్ట్ర ఐ.టి. శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబుకు విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి, మీ భవిష్యత్‌కు పునాదులు వేస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,ఐ.టి.శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు,రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి,సి.ఎం. సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి,ఎం.పి.లు మల్లు రవి,అనిల్‌కుమార్ యాదవ్,మేయర్ గద్వాల విజయలక్ష్మి,ఎమ్మెల్యే మాజీద్‌హుస్సేన్,ఎమ్మెల్సీ రియాజ్ ఉర్ హుస్సేన్,డిప్యూటీ మేయర్,పలువురు కార్పొరేషన్ చైర్మన్లు, ప్రిన్సిపల్ సెక్రెటరి దాన కిశోర్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి,ఎం.డి. టి.జి.ఐ.ఐ.సి. శాశంక తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు : ఎమ్మెల్యే గాంధీ



**మొదటిపేజీ తరువాయి...** వారి అవసరాలకనుగుణంగా నాలాను మలుపు తిప్పడంతో గోడ అడ్డంగా కట్టడం వలన తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని,ఎన్నిసార్లు విన్నవించుకున్నా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే గాంధీ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అపర్ణ వాళ్ళు మసీదు బండ, గోపన్ పల్లి, గంగారంలో కూడా నాళాల ను మళ్లించి వారి స్వలాభం కోసం నిర్మాణాలు చేపట్టి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. నాల పై ఆక్రమణలు చేసిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని, నిర్దాక్షిణ్యంగా ఆక్రమణలు తొలగించి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడాలని ,ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఎమ్మెల్యే గాంధీ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు మారబోయిన రాజు యాదవ్ ,ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, చింతకింది రవీందర్ గౌడ్, కోడిచెర్ల రాములు తదితరులు పాల్గొన్నారు.



కర్మన్ ఘాట్ శ్రీ ధ్యానాంజనేయ స్వామి ఆలయంలో దేవి శరన్నవరాత్రుల లో భాగంగా శనివారం అమ్మవారు శ్రీ లలితా దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు... కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్

# 'ప్రతి మనిషి ఒక శక్తిపుంజం!!' – రచయిత్రి లక్కరాజు నిర్మల

## జీవన దిక్సూచిగా 'విశ్వనియమాలు–విశ్వరహస్యాలు' గ్రంథం!!






ముషీరాబాద్,మేజర్న్యూస్ : డా.లక్కరాజు నిర్మల సేవకు మారుపేరుగా నిల్చారు. ఆమె రచయిత్రిగా వెలువరించిన తాజా పుస్తకం 'విశ్వనియమాలు– విశ్వరహస్యాలు' సంచలనం సృష్టిస్తుంది!! లక్కరాజు నిర్మల సేవారంగం : 'ఆత్మీయ' సంస్థను ఏర్పాటు చేసి మానసిక వికలాంగుల సంక్షేమం కోసం పాఠశాలను పెట్టి సేవ చేసారు. మహిళలు ఎదుర్కొంటున్న గృహహింస, సమాజిక హింసలను ఎదుర్కొనేందుకు ఉద్యమించారు. పరిష్కారాలు చూపారు. మహిళల చైతన్యం, ఆర్థిక స్వావలంబనకు కృషిచేసారు. పలు సామాజిక ఉద్యమాల్లోనూ , తెలంగాణ ఉద్యమంలోనూ క్రియాశీలకంగా పనిచేసారు. , కరోనాతో పాటు వివిధ సందర్భాలో సేవలను అందించారు. ఆధ్యాత్మిక సేవగా పండుగల వేళ పూజలు,సామూహిక పారాయణలు ,ప్రవచనాలు అందించారు. ఆమె ప్రభుత్వ ఉపాధ్యాయినిగా పనిచేసారు. విద్యార్థులను తీర్చిదిద్దారు. రచయిత్రిగా, కవయిత్రిగా, మంచి వక్తగానూ పేరుతెచ్చుకున్నారు. ఈ అన్ని అనుభవాలతో గత 15యేళ్ళుగా సంకల్పించని 'విశ్వనియమాలు, విశ్వరహస్యాలు'గ్రంథ రచన ప్రాజెక్టును పూర్తిచేసి ఓ గ్రంథాన్ని విడుదల చేసారు. ప్రకృతికి, మానవ దేహానికి జీవితానికి ఉన్న సంబంధాన్ని వినూత్నరీతిలో రాసిన ఈ గ్రంథం ఓ ఆధునిక వేదంగా చెప్పవచ్చు.

విశ్వనియమాలు,రహస్యాలు–గ్రంథం : తమ కోరికలను ఫలింపచేసుకోవడం కోసం, తమ గురించి తాము తెలుసుకోవడం కోసం ఈ గ్రంథం ఉపయోగపడుతుందని లక్కరాజు తెలిపారు."ప్రపంచం ఒక మహాసత్యంగా ఉంది.జీవితం కేవలం అనుభవించేది కాదు.అర్థం చేసుకుని అభివృద్ధి చేసుకునేది కూడా.ప్రతి మనిషి ఒక శక్తిపుంజం.ఒక జీవితం విశ్వం.ప్రతి జీవి విశ్వంలో ఓ భాగమే.ఈ విశ్వం తన నియమాలతో నడుస్తుంది .ప్రకృతి నియమం ఎంత శాస్త్రీయంగా ఉందో,అంతే ఆధ్యాత్మికంగా ఉంది''–అంటున్నారు డా.లక్కరాజు నిర్మల.అంతరంగపు శక్తులపై శ్రద్ధ పెంచుకుని ,ప్రకృతి సహజత్వాన్ని అంగీకరించాలనేదే తన ఆకాంక్ష –అని లక్కరాజు తెలిపారు.12 విశ్వ నియమాలను ఈ పుస్తకంలో తెలిపారు. ఒన్నెస్,వైబ్రేషన్, కరస్పాండెన్స్, యాక్షన్,కాజెస్ అండ్ ఎఫెక్ట్, కాంపెన్సేషన్,అట్రాక్షన్,ట్రాన్స్పోర్టేషన్ ఆఫ్ ఎనర్జీ, రిలెటివిటి, పొలారిటీ, రిథమ్,జండర్–నియమాలను వివరించారు.ఇది ఈ గ్రంథం 'విశ్వనియమాలు' –మొదటి భాగం(199పేజీలు),రెండో భాగంలో విశ్వ రహస్యాలను 170 పేజీల్లో తెలిపారు. 28 అధ్యాయాల్లో ఈ విశ్వరహస్యాలు విస్తరించాయి.పంచభూతాలు,విజ్ఞానపూర్వక తాత్త్విక అంశాలు,నవగ్రహాలు,షట్చక్రాలు,విష్ణు సహస్రనామాలు ..ఇలా పలు అంశాలపై సమగ్ర చర్చ ఉంటుంది. ప్రకృతితో మనిషి అనుసంధానాన్ని అబ్బురపడేలా వివరించారు రచయిత్రి లక్కరాజు నిర్మల. నేటి యువతకు అర్థమయ్యేలా మన ఆధ్యాత్మిక సంపదలోని తాత్త్విక అంశాలను సైన్స్తో అనుసంధానం చేసి అవసరమైన ఇంగ్లీషు భాషలోనూ వివరణతో గొప్ప గ్రంథాన్ని తీసుకువచ్చారు డా.లక్కరాజు నిర్మల.ఈ పుస్తకం ఓ జీవన దిక్సూచి.పాఠకునిలో ఈ వికాస విత్తనం తప్పకా పెరిగి మొలకెత్తుతుందనడంలో సందేహం లేదు!!

# దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని చిన్న పిల్లలకు క్విజ్ పోటీలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని సీతాఫలమండి బీదల బస్తీలోని శ్రీశ్రీరేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద 29వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు శ్రీ సాయి విద్యాలయం వారి సౌలజ్యంతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో 10 నుండి 15 ఏండ్ల వయస్సుగల బాలికలకు దసరా ఆధ్యాత్మిక అంశాలపై క్విజ్ పోటీ నిర్వహించబడును. ఆసక్తి కలిగిన బాలికలు ఆలయ కమిటీ సభ్యుల వద్ద తమ పేర్లు నమోదు చేసుకోవాలని ఆలయ కమిటీ అధ్యక్షుడు సీతారామ్, ప్రధాన కార్యదర్శి శేషగిరిరావు ఒక ప్రకటనలో తెలిపారు.

# లష్కర్ జిల్లా సాధన సమితి బిసి సెల్ అధ్యక్షునిగా ర్యాల మహేందర్ యాదవ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: లష్కర్ జిల్లా సాధన సమితి బిసి సెల్ అధ్యక్షులుగా మెట్టుగూడకు చెందిన ర్యాల మహేందర్ యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్ శనివారం మెట్టుగూడలో జరిగిన కార్యక్రమంలో నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా జిల్లా ఏర్పాటులో తమవంతు సహకారం అందించేందుకు ముందుకు వచ్చిన మహేందర్ యాదవ్ బృందాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాలరాజ్ యాదవ్, మహిళా అధ్యక్షురాలు ముత్యాల గీత, శైలందర్, సునీల్ ముదిరాజ్, శ్రీకాంత్రెడ్డి, అజిజ్ కృష్ణ, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## డా. వినోద్ కుమార్ రాథోడ్కు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్



సీతాఫల మండి, మేజర్ న్యూస్: ఉస్మా నియా విశ్వ విద్యా లయం, హైదరాబాద్, సుస్థిర కాం క్రీటు టెక్నా లజీలో చేసిన వినూత్న పరిశో ధనకు డా. వినోద్ కుమార్ రాథోడ్, గిరిజన సమాజానికి చెందిన విద్యార్థి సివిల్ స్ట్రక్చరల్ ఇంజినీరింగ్లో పీహెచ్డి పట్టా అందించారు. డా. రాథోడ్ పరిశోధన ఫలితంగా 11 అంతర్జాతీయ, 5 జాతీయ పత్రికల్లో వ్యాసాలు ప్రచురించబడ్డాయి. అదనంగా 5 పేటెంట్లు పొందారు. తన విజయంపై వ్యాఖ్యానిస్తూ "నా పరిశోధన వ్యర్థ పదార్థాలను ఎలా సమాజానికి విలువైన వనరుగా మార్చవచ్చో, ప్లాస్టిక్ వ్యర్థాలు మరియు సహజ వనరుల వినియోగం సమస్యలను పరిష్కరించడం ద్వారా, నా పని సుస్థిర నిర్మాణ పద్ధతులకు తోడ్పాలని, గ్రామీణ, గిరిజన విద్యార్థులకు ప్రేరణగా నిలవాలని ఆశిస్తున్నాను" అని అన్నారు.

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE,RANGA REDDY DISTRICT, AT:: HAYATHNAGAR**

O.S.NO. 841 OF 2025

Between :-
Iftekhar Ahmed Khan & others …Plaintiffs
A N D
The Tahsildar, Abdullapurmet Revenue Mandal, …Defendant
To,
All Concerned ...Defendant No.2

NOTICE

That the above named Plaintiffs filed the above suit for declaration to declare them as legal heirs of deceased Fasiha Iftekhar died intestate on 11-05-2013 at his residence, due to ill-health by leaving behind the Plaintiffs as her legal heirs and successors to succeed her estate against you and others before the Hon'ble Principal Junior Civil Judge, Ranga Reddy District at Hayathnagar, and the above suit is posted on 18-10-2025 for objections. If any person/s is/are having any objection he/she/they may appear before the Hon'ble Court on 18-10-2025 at 10:30 A.M. either in person or through an Advocate, failing which the matter will be decided as per Law in your absence.

SCHEDULE 'OF' PROPERTY

All that piece and parcel of Open Plot bearing Plot No.28/A, admeasuring 200 sq. yards or 167.21 sq. meters in Sy. Nos. 910, and 912, situated at Koheda village and Gram Panchayath, Abdullapur Revenue Mandal, (Previously Hayath nagar Revenue Mandal), Ranga Reddy District, Pedda Amberpet Telangana State and bounded by: NORTH: Part of Plot No. 27 SOUTH : Part of Plot No. 28 EAST: Part of Plot No. 28 WEST:40' wide Road

(BY ORDER OF THE COURT)
M/S M.SHIVA SHANKER, N.NARESH KUMAR, CH.BAL REDDY, Advocates
Plot No. 5, Tulja Bhavani Colony,
Hastinapuram, Hyderabad,
Ph.No.9440725458

# తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ

## వీహెచ్ పీఎస్,ఎమ్మార్పీఎస్ నేతల ఘన నివాళి




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వికలాంగుల హక్కుల పోరాట సమితి (వీహెచ్ పీఎస్) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు ఎన్. వినయ్ ఆధ్వర్యంలో శుక్రవారం మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయం ఎదుట తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 130 వ జయంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీ ఎస్ జాతీయ నాయకులు తిప్ప రపు లక్ష్మణ్ మాదిగ, ఎన్ విజయ్ రావు మాదిగ, ఎన్. వినయ్ లు హాజరై చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, భూస్వామి పెత్తందారుల పై పోరాటం చేసి మా పంట మేమే అమ్ము కుంటాం అనే నినదించిన వీరవనీత చాకలి ఐలమ్మ అన్నారు. తుపాకి గుండ్లను సైతం లెక్కచేయని పోరాట యోధురాలు అని, రజాకార్ల గుండెల్లో గుబులు పుట్టించిన ధీరవనిత ఐలమ్మ అని ఆమె పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు. మేడ్చల్ మల్కా జిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు ఎన్.వినయ్ మాట్లాడు తూ..సాయుధ రైతాంగ పోరాటంలో నిప్పు కణికగా మారిన ధీశాలి ఐలమ్మ అన్నారు. నిజాం నిరంకుశత్వానికి ధీటుగా ఎదిరించిన మహిళ చాకలి ఐలమ్మ అని ఆమె పోరాటా న్ని, సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో కె.బి.జయ హరి, కె.విజయకుమార్, కాం తారావు, నరేందర్, నగేష్, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు

## నేడు మన్కీ బాత్ కార్యక్రమానికి విచ్చేస్తున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్:
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారత ప్రజలకు అందించే సందేశం మన్ కీ బాత్ నేటి ఉదయం10.30 గంటలకు జూబ్లీహిల్స్ ఎల్లారెడ్డి గూడ నాగార్జున కమిటీ హాల్ లో నిర్వహిస్తున్నట్టు బిజెపి జిల్లా అధ్యక్షులు లంకల దీపక్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యకర్తలను ముఖ్య అతిథిగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హాజరవనున్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో నేడు వికలాంగులకు ఉచితంగా పరికరాల పంపిణీ

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్:
బిజెపి ఆధ్వర్యం లో నేడు వికలాంగులకు ఉచితంగా పరికరాల పంపిణీ చేస్తున్నట్లై బిజెపి జిల్లా అధ్యక్షులు లంకల దీపక్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అలీవ్ సంస్థ ఆధ్వర్యం లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేతులు మీదుగా ఎల్లారెడ్డి గూడ నాగార్జున కమిటీ హాల్ లో అందజేస్తున్నట్టు దీపక్ రెడ్డి పేర్కొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT : HYDERABAD**

O.S. No.3540 of 2025

Between:-
1) Smt. S. Kalavathi, W/o.Late Sri. Samilati Shankar, Aged 48 yrs,Occ: House Wife, 2) Mrs. S. Archana, D/o.Late Sri. Samilati Shankar, Aged 27 yrs, Occ: Private, 3) Mrs. S. Swetha, D/o.Late Sri. Samilati Shankar, Hindu, Aged 20 yrs, Occ: Student,
All the above Petitioners are R/o. H No. 1-9-392, Adikmet, Ramnagar Gundu, Vidya Nagar, VTC: Hyderabad District and City, Telangana State, PIN Code: 500044. .... Plaintiffs/Petitioners
AND
1) All Concerned
2) The Branch Manager,
State Bank of India, Osmania University Branch, (Branch Code: 200071), Osmania Art College Premises, Hyderabad District, Telangana-500007. ...Defendants
To,
1) All Concerned
2) The Branch Manager, State Bank of India, Osmania University Branch, (Branch Code: 200071), Osmania Art College Premises, Hyderabad District, Telangana-500007.

Please take the Notice that in OS No.3540 of 2025 on the file of the Hon'ble X Junior Civil Judge, City Civil Court, At Hyderabad. This is to inform that All Concerned i.e., the general public (Defendant No.1) and The Branch Manager (Defendant No.2) that the plaintiffs have filed the above suit for declaring themselves and obtaining the Legal Heirs status of Late Mr. Samilati Shankar, expired on 29-04-2025. Any person having any objection may appear before the above Honorable Court on 14-10-2025 at 10.30 am either in person or through your counsel with material papers if any.

(BY ORDER OF THE COURT)
**Y. UMA MAHESHWAR RAO,** ADVOCATE,
Plot No. 44, H No. 4-6-158/44, Durga Nagar, Nacharam, Medchal-Malkazgiri District, Hyderabad City, Telangana,
Pin-500076. Phone No:8801060160.

**IN THE COURT OF THE HON'BLE XIX TH JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS: AT: HYDERABAD**

O.S.No. 3637 OF 2025

BETWEEN:-
B. Kranthi and others ...PLAINTIFFS
V/s
1. The Tahsildar, Saidabad Mandal, Hyderabad.
2. All Concerned ... DEFENDANTS
To,
All Concerned

The plaintiff's in the above suit filed the above suit for Declaration to Declare that they are the only legal heirs of Late Bhopal Vijaya Lakshmi & Bhopal Balram and the same is pending before this Hon'ble Court and posted to 06-10-2025 for appearance. If anybody is having any objection can appear before this Hon'ble court on 06-10-2025 at 10-30 AM failing which the matter will be heard and determined exparte.

( By Order Of the Court)
**P. BALA KISHORE**
Advocate
Flat No. 504, Sai Sadan Apartments, Street. No. 11, Himyathnagar,
Hyderabad. - 500 029.
Cell No: 9848026945

# బీసీల సుదీర్ఘ పోరాటాల విజయమే 42 శాతం రిజర్వేషన్లు



- ముఖ్యమంత్రి, మంత్రులు, పిసిసి అధ్యక్షునికి అభినందనలు
- రిజర్వేషన్లను నిలుపుకోవాల్సిన బాధ్యత బీసీలదే
- రిజర్వేషన్లను వ్యతిరేకించే పార్టీల భరతం పడతాం
- చట్ట, రాజ్యాంగ, న్యాయబద్ధత ఉంది
- 243 డి6 ప్రకారం రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వానిదే తుది నిర్ణయం
- 52 శాతం జనాభాకు 42 శాతం రిజర్వేషన్లు సరిపోవు
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : 42 శాతం రిజర్వేషన్లు బీసీల సుదీర్ఘ పోరాటాల విజయమని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య అన్నారు. జీవో నెంబర్ 9 ద్వారా ఎన్నికల నిర్వహిస్తామన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లకు అభినందనలు తెలిపారు. శనివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ దేశోద్ధారక భవనంలో సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ అధ్యక్షతన బీసీ సంఘాల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ ఆర్ కృష్ణయ్య ఈ సందర్భంగా మాట్లాడారు. పెంచిన రిజర్వేషన్లను అడ్డుకోవాలని చూస్తే ఎవరిని వదిలిపెట్టమని హెచ్చరించారు. ఈ రిజర్వేషన్లకు చట్ట, రాజ్యాంగ, న్యాయబద్ధత ఉందని తెలిపారు. బీసీ వ్యతిరేకులు సుప్రీంకోర్టుకు వెళ్లిన తామే గెలుస్తామని అన్నారు. 56 శాతం జనాభా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సరిపోవని అన్నారు. 6 శాతం ఉన్న అగ్ర కులాలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించినప్పుడు, బీసీల జనాభాకు సమానంగా ఎందుకు కల్పించరని ఆయన ప్రశ్నించారు. ఎన్టీ రామారావు హయాంలో 20 శాతం , కోట్ల విజయభాస్కర్ రెడ్డి హయాంలో 34 శాతానికి పెంచిన రిజర్వేషన్లను, అనంతరం సుప్రీంకోర్టు తగ్గించిందని గుర్తు చేశారు. తమ ప్రజా ఉద్యమాల ఫలితంగా నేడు 42 శాతం సాధించామని అన్నారు. మండల కమిషన్ ను ఆనాడు అగ్రకులాలు వ్యతిరేకిస్తే రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు దిగి మూడుసార్లు రాష్ట్ర బందును నిర్వహించామని వెల్లడించారు. అగ్రకులాలకు తాము వ్యతిరేకం కాదని, రిజర్వేషన్ల వ్యతిరేకుల భరతం పడతామని హెచ్చరించారు. 243 డి 6



ప్రకారం రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగం కల్పించిన విషయాన్ని గుర్తించాలని అన్నారు. అన్ని పార్టీలు, కుల సంఘాలు బీసీలకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బీసీ మహిళా నేతలు రిజర్వేషన్ల సాధనలో ముఖ్యపాత్ర పోషించిన ఆర్ కృష్ణయ్యను ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేశం, జనార్దన్, రవి యాదవ్, రాజేందర్, అనంతయ్య, పగిళ్ల సతీష్, సుధాకర్ ముదిరాజ్, నందగోపాల్, సతీష్, లింగయ్య యాదవ్, మోడీ రాందేవ్, గోపి, ప్రీతం, నరేష్ గౌడ్, మహిళా నేతలు గంగాపురం పద్మ, అనురాధ, దివ్య తదితరులు పాల్గొన్నారు.

## అందాల బతకమ్మను పూలతో పేర్చి ..



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : స్టాన్లీ మహిళా ఇంజనీరింగ్ కళాశాల్లో శనివారం బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సంబరాలు కళాశాల డైరెక్టర్ డా. వి అనురాధ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. విద్యార్థినులు తీరొక పూలు తెచ్చి అందమైన బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో బతుకమ్మను ఆడారు. ఈ సందర్భంగా డా. వి అనురాధ గారు మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి, ఆచారాలకు ప్రత్యేకగా నిలిచే ఈ పండుగ ప్రతి ఆడబిడ్డకు ఎంతో ప్రీతిపాత్రమైనదని చెప్పారు.కళాశాల ప్రిన్సిపాల్ డా. బి ఎల్ రాజు మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ సహజ సిద్ధమైన ప్రకృతిని గౌరవించే పండుగని తెలిపారు. అబిడ్స్, చాపల్ రోడ్డు లోని కళాశాలలో జరిగిన ఈ ఉత్స వాలలో కళాశాల సెక్రటరీ , కరెస్పాండెంట్ కే కృష్ణారావు , మేనేజ్మెంట్ సభ్యు లు టి రాకేష్ రెడ్డి, ఆర్ ప్రదీప్ రెడ్డి , ప్రొ. ఏ వినయ్ బాబు , అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఏ రమేష్ , డైరెక్టర్ అకాడమిక్స్ డా. వై వి ఎస్ ఎస్ ప్రగతి , డేటా సైన్స్ విభాగాధిపతి డా. కె వైదేహి , వందలాది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరిస్తా కాలనీవాసులకు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి హామీ



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినపురం డివిజన్ పరిధిలోని ఖాద్రి కాలనీ లో శనివారం ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మాజీ కార్పొరేటర్ పద్మ శ్రీనివాస్ నాయక్ తో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పలు సమస్యలను సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు.దానిలో భాగంగా గతంలో మంజూరు చేసిన మంచినీటి సదుపాయం,స్ట్రీట్ లైట్స్ మరవలేము అని గుర్తు చేశారు.ప్రస్తుతం మా యొక్క కాలనీ లో అంతర్గత రోడ్లు ఉన్నాయని అందులో కొన్ని రోడ్లలో మాత్రమే డ్రైన్స్ సదుపాయాలు ఉన్నాయన్నారు. మిగిలిన రోడ్ల లో నూతన డ్రైన్స్ వ్యవస్థ ఎర్పాటు చేయాలని కోరారు.అలాగే కొన్ని గల్లీలలో డ్రైన్స్ నిర్మాణం పూర్తి అయింది అని నూతన సీ.సీ.రోడ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు.అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ నూతన డ్రైన్స్ గురించి అధికారులచే మాట్లాడి పనులు ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తామని హామీ ఇచ్చారు.అలాగే నూతన రోడ్లు వేస్తామని తెలిపారు.గతంలో మేము చేసిన అభివృద్ధి తప్ప ఇక్కడ ఎవరు ఏమి అభివృద్ధి చేయలేదని అన్నారు.తప్పకుండా ఇట్టి పనులు మేమే చేస్తామని కాలనీ వాసులకు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో హస్తినపురం డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు అందోజు సత్యంచారి,నాగిరెడ్డి, భిక్షపతి చారి,కాలనీ అధ్యక్షులు జామిర్ భాయ్,మహమ్మద్ కుద్రి,సయ్యద్ అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ రాములుకు ఘనంగా జన్మదిన వేడుకలు

### సీనియర్ సిటిజన్ వాకింగ్ గ్రూప్ ఆధ్వర్యంలో బర్త్డే విషెస్



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) :అంబర్పేట్ సీనియర్ సిటిజన్ వాకింగ్ గ్రూప్ ఆధ్వర్యంలో ఆర్టీసీ రాములు పుట్టినరోజును మిత్రులందరు కలిసి తన స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిత్రులందరు కలిసి శాలువా తో సన్మానం చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అలైబాలై తీసుకుంటూ మిఠాయిలు పంచుకున్నారు .



అనంతరం రాములు మాట్లాడుతూ.. తన పుట్టినరోజును గుర్తుపెట్టుకుని కుటుంబ సభ్యుల మధ్య జరిపినందుకు ఆనందం వ్యక్తం చేశారు. పుట్టినరోజుకు హాజరై తనకు శుభాకాంక్షలు తెలిపిన మిత్రులందరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమానికి దేవరుప్పుల ఆంజనేయులు, పద్మ పాండురంగం , దేవరుప్పుల బాలకృష్ణ , గడ్డమీద సత్యనారాయణ, దేవరుప్పుల విజయ్ కుమార్ , పూజారి సోమయ్య గౌడ్, తండు అంజయ్య గౌడ్, పయ్యావుల సత్తయ్య , కొండ హంశారామ్ ,కనకటి మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ,ఎంబీసీ చైర్మన్ జేరిపేటి జైపాల్



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : దసరా పర్వదినం పురస్కరించుకొని శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి పూజ కార్యక్రమంలో శనివారం పిఏసీ చైర్మెన్, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే ఆరెకపూడి ,శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మసీదుబండలో ఎంబీసీ చైర్మన్ జేరిపేటి జైపాల్ తో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి అనుగ్రహం ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని, ప్రతి ఒక్కరికీ ఐశ్వర్యం, ఆయురారోగ్యం, శాంతి, సంతృప్తి లభించాలని మనసారా కోరుకుంటున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మారబోయిన రాజు యాదవ్ ,ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, చింతకింది రవీందర్ గౌడ్, కోడిచెర్ల రాములు పాల్గొన్నారు.

## ప్రశాంత్‌నగర్ శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురం ప్రశాంత్‌నగర్ కాలనీలోని శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయింది. చైర్ పర్సన్‌గా పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్, వైస్ చైర్ పర్సన్స్‌గా డి. వెంకటేశ్వర్‌రావు, ఆర్. వే ణుగోపాల్‌రావు, ప్రధాన కార్యదర్శిగా డి. రవీంద్రబాబు, జాయింట్ సెక్రటరీగా బి. ప్రభాకర్, కోశాధికారిగా టి. రమేష్, కార్యవర్గ సభ్యులుగా ఆర్. అంజయ్య, వి.నిర్మలాచౌదరి, పి. రాజేంద్రప్రసాద్, వై. సీతారామిరెడ్డిలు ఎన్నికయ్యారు. నగరంలో ప్రతిష్టాత్మకమైన ప్రశాంత్‌నగర్ కాలనీలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆలయ నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు.

## అమ్మవారి సేవలో బత్తుల శ్రీనివాసరెడ్డి దంపతులు



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :చంపాపేట్ డివిజన్ దుర్గా నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన అమ్మవారికి బత్తుల హేమలత శ్రీనివాస్ రెడ్డి దంపతు లు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో తుమ్మలూరు మాజీ సర్పంచ్ మద్ది సురేఖ కర్ణాకర్ రెడ్డి, చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్, ఎమ్మ భాష ,సురేష్ గుప్తా యాదవ్ ,కృష్ణారెడ్డి , వంగ మాధవి బూరం అలివేలు బత్తుల హేమలత, మద్ది సురేఖ, కవిత అక్క, బి అనిత రెడ్డి, చైతన్య రెడ్డి ,రజిని రెడ్డి ,వసుంధర రెడ్డి కాలనీ కార్యవర్గ అధ్యక్షులు వంగ జగన్నాథ్ రెడ్డి, భూ రామ్, వెంకటేష్, సుబ్బిరు ,సందీప్ కుమార్ ,రవి ,ప్రశాంత్ చారి ,సల్వాడి సతీష్ ,బిళ్ళ కంటి శ్రీనివాస్ గుప్తా, రామకృష్ణ చారి తదితరు పాల్గొన్నారు.

# వైద్యచికిత్స నిధులకు అధిక ప్రాముఖ్యత -ఎమ్మెల్యే పద్మారావు గౌడ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: వివిధ రుగ్మతలతో సతమతమవుతూ తన కార్యాలయాన్ని ఆశ్రయించిన వారికి మెరుగైన వైద్యం చేయించేందుకు తాను కృషి చేస్తానని, ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి నిధులను మంజూరు చేయించి ఆయా రోగులను ఆదుకొనేందుకు ఏర్పాట్లు చేశామని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన 37 మంది లబ్దిదారులకు రూ. 13 లక్షలు విలువచేసే ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పద్మారావు గౌడ్ శనివారం అందించారు. ఈ కార్యక్రమంలో పద్మారావు గౌడ్ మాట్లాడుతూ విద్య, వైద్య కార్యక్రమాలకు ప్రాముఖ్యతను కల్పించాల్సి ఉందని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రాసురి సునీత, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## శ్రీలలితా త్రిపురసుందరి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన జియాగూడలోని శ్రీమహంకాళి అమ్మవారు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జియాగూడలోని శ్రీ మహంకాళి దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. శనివారం ఆలయంలో అమ్మవారు ప్రత్యేకంగా శ్రీలలితా త్రిపురసుందరి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ గొడుగు ఆంజనేయులు ఆధ్వర్యంలో అమ్మవారికి నిత్య పూజ కార్యక్రమాలు అప్పారావు శాస్త్రి పంతులు,దేవాలయ అర్చకులు భరద్వాజ్ పంతుల ఆధ్వర్యంలో అమ్మవారి అలంకరణ,పూజ కార్యక్రమాలు చేపడుతున్నారు. శనివారం ఆలయంలో శ్రీసత్యనారాయణస్వామి వ్రతం కథ పూజా కార్యక్రమం జరిగింది. ప్రతిరోజు అమ్మవారి ఆలయంలో ఉదయం 6.00 గంటలకు పంచామృత అభిషేకం,హోమం,హారతి, సాయంత్రి 6.30 గంటలకు మహిళలచే సామూహిక కుంకుమార్చన,అఖండ హారతి,పల్లకి సేవ అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ గొడుగు ఆంజనేయులు తెలిపారు.



# జలమండలిలో బతుకమ్మ సంబురాలు





హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):జలమండలిలో తెలంగాణ సంస్కృతికి ప్రతీకైన బతుకమ్మ పండగను ఘనంగా జరుపుకొన్నారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో శుక్రవారం జరిగిన ఈ సంబురాల్లో మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. బతుకమ్మను పేర్చి దాని చుట్టూ ఆడిపాడుతూ ఉల్లాసంగా గడిపారు. ఈ సారి హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు ఆధ్వర్యంలో బతుకమ్మ పేర్చడం లో బోర్డు మహిళా ఉద్యోగులకు పోటీ నిర్వహించారు. ఈ పోటీలో అందమైన బతుకమ్మ పేర్చిన పీఅండ్‌ఏ వింగ్ మహిళలు మొదటి బహుమతి గెలుచుకున్నారు. ఈ పోటీలో అందమైన బతుకమ్మ తాయారు చేసి మొదటి బహుమతి గెలుచుకున్న పీఅండ్‌ఏ వింగ్ ఉద్యోగులను పర్సనల్ డైరెక్టర్ మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పీఅండ్‌ఏ జీఎం సరస్వతి, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నేత మండలి చిన్నాయాదవ్ ఆధ్వర్యంలో....జీహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికులకు, ఆర్పీలకు చీరలు పంపిణీ

### -బతుకమ్మ, దసరా పండగలను సంతోషంగా జరుపుకోండి : మర్రి మమతారెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : దుర్గా మాత చల్లని దీవెనలు, ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సతీమణి మర్రి మమతారెడ్డి అన్నారు. శనివారం బీఆర్ఎస్ నేత మండలి చిన్నాయాదవ్ ఆధ్వర్యంలో ఆయన నివాసం వద్ద తన సొంత డబ్బులతో దసరా పండగ కానుకగా జీహెచ్ఎంసి పారిశుద్ధ కార్మికులకు, ఆర్పీలకు ఆమె చేతుల మీదుగా చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మర్రి మమ తారెడ్డి మాట్లాడుతూ ప్రప్రథమంగా మల్కాజి గిరి ప్రజలకు బతుకమ్మ దసరా పండగ శుభా కాంక్షలు తెలియజేశారు. మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ నాయకత్వంలో 10 ఏళ్ళ బీఆర్ఎస్ ప్రభుత్వం హయంలో బతుకమ్మ, దసరా,రంజాన్ ఇలా ప్రతి పండుగ సమ యంలో పేదలకు నూతన దుస్తులు పంపిణీ చేసే వారన్నారు. ప్రస్తుతం బీఆర్ఎస్ అధి కారంలో లేక పోయినప్పటికీ అదే ఆనవాయ తీ ప్రకారం మల్కాజిగిరి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు బతుకమ్మ, దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తుండటం అభి నందనీయమన్నారు. దసరా కానుకగా మండలి చిన్నాయాదవ్ తన సొంత డబ్బు లతో జీహెచ్ఎంసి పారిశుద్ధ కార్మికులకు, ఆర్పీలకు, పేదింటి ఆడబిడ్డలకు సుమారు 200 మందికి చీరలు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. ఆధ్యాత్మిక,సామాజిక సేవా కార్యక్రమాలతో అనునిత్యంమల్కాజిగిరి ప్రజలలోనే ఉంటూ పెద్ద ఎత్తున అనుచరగణం కలిగి ఉన్న చిన్నాయాదవ్ లాంటి యువనేతలు బీఆర్ఎస్ పార్టీకి బలమైన పునాది, వెన్నుముక అవుతారని స్పష్టం చేశారు. ఆయనకు ఉజ్వల భవిష్యత్ ఉందన్నారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు, బీఆర్ఎస్ నేత మండలి చిన్నాయాదవ్ మాట్లాడుతూ..సామాజిక సేవే తన ఏకైక ధ్యేయమన్నారు. నిరంతరం ప్రజలకు, పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉంటూ ముందు కు వెళుతున్నట్లు చెప్పారు. మల్కాజిగిరిలో గత కొన్ని సంవత్సరాలుగా వినాయక చవితి (గణేష్ నవరాత్రి) ఉత్సవాలు, బతుకమ్మ, దసరా, దీపావళి సందర్భంగా అనేక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ నా వంతు సహా యం చేస్తుండటం ఇక్కడి ప్రజలు అందరికీ తెలిసిం దేనన్నారు. దుర్గా మాత చల్లని దీవెనలు, ఆశీస్సులు ప్రజలందరిపై ఉండా లని ఆకాంక్షించారు. అమ్మవారి కృపతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని, దుర్గా దేవిని వేడుకుంటున్నానని ఈ సందర్భంగా మల్కాజిగిరి ప్రజలకు బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నవీన్ యాదవ్, బండారి శ్రీనివాస్ గౌడ్,పిట్టల శ్రీనివాస్, లక్ష్మణ్, వహిద్, మేరు శ్రీధర్, మహి ళా నాయకురాళ్ళు పల్లె విజయకుమారి, లక్ష్మి, కవిత, మాధవి, రజిని, జ్యోతి,సునంద తదితరులు పాల్గొన్నారు.



## కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి.. అన్నదానం!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతిని పురస్కరించుకుని అశోక్‌నగర్ చౌరస్తాలో బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళి అర్పించారు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, ముఠాజయసింహ, బీఆర్ఎస్ నేతలు, గంగపుత్ర, పద్మశాలి సంఘాల నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నదానం నిర్వహించారు.

## ఐలమ్మ జయంతి లో పాల్గొన్న బీఆర్ఎస్, బీజేపీ శ్రేణులు



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో ముషీరాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే ముఠాగోపాల్, బీఆర్‌నేత ముఠాజయసింహతో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు. బీజేపీ శ్రేణులు పాల్గొన్నాయి. రాజ్యసభ సభ్యుడు డా.కే.లక్ష్మణ్, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, డా.వకుళాభరణం కృష్ణమోహన్‌రావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాజస్తాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మను కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాజస్తాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ నగర పర్యటన నిమిత్తం బేగంపేట విమానాశ్రయంకు విచ్చేసిన సందర్భంగా హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి మర్యాద పూర్వ కంగాకల్సి పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. రాజస్తాన్ ముఖ్య మంత్రినికల్సిన వారిలో బి.జె.పి. రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్‌రావు,పలువురు ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు





కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఆ శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి ఆశీస్సులు ప్రజలం దరిపై ఉండి సుఖశాంతులతో జీవించాలని కూకట్ పల్లి నియో జకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆకాంక్షించారు. శనివారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శ్రీశైలం మల్లికార్జున భ్రమరాంబ ఆలయంలో తన తండ్రి కీర్తిశేషులు మాధవరం శివయ్య గారి నారాయణరావు పేరు మీద కట్టించిన నూతన వసతి గృహాన్ని కుటుంబ సభ్యులతో కలిసి గృహప్రవేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి కృపాకటాక్షములతో ప్రజలు తనను మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించి ఆదరిస్తున్నారని అన్నారు. తనవంతుగా ప్రజలకు ఉపయోగపడే విధంగా తండ్రి పేరుమీద ఈ వసతి గృహం కట్టించి దేవస్థానానికి అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నవీన్ రావు, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గంలో కోఆర్డినేటర్ సతీష్ అరోరా, కార్పొరేటర్లు ముద్ద%శీ% నరసింహ యాదవ్, మందాడి శ్రీనివాసరావు, జూపల్లి సత్యనారాయణ, సతీష్ గౌడ్, పగడాల శిరీష బాబురావు, గోనే శ్రీనివాసరావు, కంచనపల్లి నాగరాజు కూకట్ పల్లి నియోజకవర్గం కార్యకర్తలు, నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచస్థాయి గుండె వైద్యానికి కేరాఫ్.. భారతీయ ఆసుపత్రులు, నిపుణులైన వైద్యులు

హైదరాబాద్,మేజర్ న్యూస్ : 1961లో డాక్టర్ కేర్సి నుస్సెర్వాంజీ దస్తూర్ భారతదేశంలో మొట్టమొదటి ఓపెన్-హార్ట్ సర్జరీ చేసినప్పుడు, మన దేశం ఒక రోజు ప్రపంచంలోని అత్యుత్తమ వైద్య కేంద్రాలతో పోల్చదగిన ఫలితాలను అందించే గుండె వైద్య కేంద్రాలకు ఆతిథ్యం ఇస్తుందని కొద్దిమంది మాత్రమే ఊహించారు. అయితే ఈరోజు భారతదేశం ప్రపంచ స్థాయి సర్జన్‌లు మరియు బృందాలతో, జెసిఐ ఎన్ఏబిహెచ్ గుర్తింపు పొందిన ఆసుపత్రులతో, పీర్-రివ్యూడ్ జర్నల్స్‌లో నమోదు చేయబడిన క్లినికల్ ఫలితాలతో నిలిచింది. విదేశాల నుండి రోగులు ఇప్పుడు భారతదేశంలో వైద్యం చేయించుకోవడానికి వస్తున్నారు, ఎందుకంటే భారతీయ వైద్య వ్యవస్థ పాశ్చాత్య దేశాలలో లభించే నాణ్యమైన వైద్యంతో సమానమైన సేవలను తక్కువ ఖర్చుతో అందిస్తుందని వారు విశ్వసిస్తున్నారు.

అపోలో హాస్పిటల్స్, జూబ్లీ హిల్స్, హైదరాబాద్‌లోని కార్డియాలజిస్ట్ డాక్టర్ ఎ. నాగేశ్ తెలిపిన వివరాల ప్రకారం, మా ఆసుపత్రుల ఫలితాలే మా అత్యుత్తమ వైద్య సేవలకు నిదర్శనం. స్వతంత్ర అధ్యయనాలు కూడా చాలా భారతీయ వైద్య కార్యక్రమాలు కరోనరీ ఆర్టరీ బైపాస్ గ్రాఫ్ట్ సర్జరీ వంటి సాధారణ చికిత్సలలో అంతర్జాతీయ ప్రమాణాలను అందుకున్నాయని, లేదా వాటిని మించిపోయాయని చూపిస్తున్నాయి. మరో విశ్లేషణలో, భారతదేశంలో పెద్దవారికి చేసే జన్యుపరమైన గుండె శస్త్రచికిత్స (జియుసిహెచ) ఫలితాలు ఐరోపాలోని వాటితో సమానంగా ఉన్నాయని తేలింది. ఇక్కడ ఉన్న క్రమబద్ధమైన పద్ధతులు, ప్రపంచవ్యాప్త నియమాలు, అంకితభావం కలిగిన వైద్య బృందాలు మనల్ని ప్రపంచంలోని అగ్రశ్రేణి కేంద్రాలతో సమానంగా నిలబెట్టాయి.

భారతదేశంలో గుండె సంబంధిత చికిత్సలు భారీగా జరుగుతున్నాయి. ఇక్కడ ఏటా లక్షల సంఖ్యలో ఇవి నిర్వహిస్తారు. దీనివల్ల వైద్యులకు అపారమైన అనుభవం లభిస్తుంది. ఈ అనుభవం చికిత్స విధానాలను మెరుగుపరచడానికి, రోగుల భద్రతను పెంచడానికి ఉపయోగపడుతుంది. నేషనల్ ఇంటర్వెన్షనల్ కౌన్సిల్ ప్రకారం, 2018లో ఒకే సంవత్సరంలో 4,38,351 పెర్క్యుటేనియస్ చికిత్సలు జరిగాయి. ఇది నాణ్యతను మరింత పెంచడానికి ఒక గొప్ప అవకాశం. భారతదేశంలో అవయవ మార్పిడి కూడా బాగా అభివృద్ధి చెందింది. జాతీయ డేటా ప్రకారం, మొత్తం అవయవ మార్పిడులు 2013లో 4,990 నుండి 2024 నాటికి 18,911కి పెరిగాయి. ప్రతి సంవత్సరం వందకు పైగా గుండె మార్పిడులు జరుగుతున్నాయి. థొరాసిక్ కార్యక్రమాలు కూడా నిలకడగా వృద్ధి చెందుతున్నాయి.

దేశంలో అందించే వైద్యం నాణ్యతకు గుర్తింపు లభించడం వల్ల మన ప్రపంచ విశ్వసనీయత మరింత బలపడింది. 60కి పైగా భారతీయ ఆసుపత్రులకు జాయింట్ కమిషన్ ఇంటర్నేషనల్ (జెసిఐ) గుర్తింపు లభించింది. ఇది విదేశీ రోగులకు, చెల్లింపుదారులకు భద్రత, నాణ్యతా వ్యవస్థలు కచ్చితంగా ఆడిట్ చేయబడ్డాయని సూచిస్తుంది. భారత్ సొంత నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ హాస్పిటల్స్ ( ఎన్ఏబిహెచ్) డా విస్తరించింది. వేలకొలది ఆసుపత్రులు కఠినమైన క్లినికల్ ప్రమాణాల ప్రకారం గుర్తింపు, లేదా ధృవీకరణ పొందాయి. ఈ గుర్తింపు వ్యవస్థలు మంచి ఫలితాలకు, అంతర్జాతీయ రోగులను ఆకర్షించడానికి అవసరమైన క్రమశిక్షణ, పారదర్శకతను సృష్టిస్తాయి.

గుండెకు సంబంధించిన అధునాతన చికిత్సలు, కనీస గాయంతో చేసే శస్త్రచికిత్సలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. ట్రాన్స్‌క్యాథెటర్ ఏయోర్టిక్ వాల్వ్ రీప్లేస్‌మెంట్ (టిఎవిఆర్) అనే కొత్త చికిత్సా విధానం భారతదేశంతో సహా ఆసియా అంతటా విస్తరిస్తోంది. ఇది కేవలం పెద్ద నగరాల్లోనే కాకుండా, ఇతర ప్రాంతాల్లోని ఆసుపత్రుల్లో కూడా అందుబాటులోకి వస్తోంది. ఈ చికిత్సలు అందరికీ అందుబాటులోకి వస్తున్నందున, మనం వాటి ఫలితాలను సరిగ్గా నమోదు చేయాలి. అంతేకాకుండా, నిపుణుల పర్యవేక్షణ, సరైన చికిత్సా విధానాలు, నిపుణుల బృందం నిర్ణయాలు తీసుకోవడాన్ని తప్పనిసరి చేయాలి. ఈ జాగ్రత్తలు తీసుకోవడం వల్ల కొత్త చికిత్సా విధానాలు వేగంగా విస్తరించినా, భద్రతకు ఎటువంటి లోపం రాకుండా ఉంటుంది.

జేసీఐ, ఎన్ఏబీహెచ్ వంటి సంస్థలు ఇప్పటికే ప్రమాణాలను పెంచాయి. ఇప్పుడు మనం చేయాల్సింది ఏంటంటే, సీఏబీజీ, వాల్వ్ సర్జరీ, పీసీఐ, గుండె వైఫల్యం వంటి చికిత్సల ఫలితాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలి. ఆసుపత్రులు ఈ సమాచారాన్ని పారదర్శకంగా బయటపెడితే, అవి నాణ్యతలో పోటీపడతాయి. దేశంలోనూ, విదేశాల్లోనూ ఉన్న రోగుల నమ్మకాన్ని పొందుతాయి.

అదనంగా మనం ఏమి చేయాలంటే? పట్టణ ప్రాంతాలకు బయట ఉన్న వైద్య సిబ్బంది, మౌలిక సదుపాయాల లోపాన్ని మనం పరిష్కరించాలి. ఇది భారతదేశంలో మాత్రమే కాదు. ప్రపంచవ్యాప్తంగా కూడా ధనిక,, పేద దేశాల మధ్య గుండె శస్త్రచికిత్స నిపుణుల లభ్యతలో చాలా వ్యత్యాసాలు ఉన్నాయి. చాలా దేశాల కంటే భారతదేశం ముందు ఉన్నప్పటికీ, ప్రతి పది లక్షల జనాభాకు ఎక్కువ మంది సర్జన్‌లు, అనస్థీషియాలజిస్టులు, పర్ఫ్యూషనిస్టులు, నర్సులు మనకు ఇంకా అవసరం. అలాగే, ఎక్కడైతే ఎక్కువ అవసరం ఉందో అక్కడ మరిన్ని క్యాథ్ ల్యాబ్‌లు, ఆపరేషన్ థియేటర్లు ఏర్పాటు చేయాలి. అపోలో హాస్పిటల్స్ జూబ్లీ హిల్స్‌లోని డాక్టర్ ఎ.జి.కె. గోఖలే చెప్పినట్లుగా, మన తదుపరి ముందడుగు శిక్షణను ప్రామాణీకరించడం, టైర్-2, టైర్-3 నగరాల్లో మౌలిక సదుపాయాలను విస్తరించడం, ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన తర్వాత సంరక్షణలో పెట్టుబడి పెట్టడం ద్వారా వస్తుంది. మనకు ప్రపంచ స్థాయి సేవలు అందించే కొన్ని కేంద్రాలు ఉన్నాయి, ఇప్పుడు మనం ప్రపంచ స్థాయి సేవలను అందరికీ అందుబాటులోకి తీసుకురావాలి.

గుండె జబ్బుల రోగులకు ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన తర్వాతే మనం మరింత శ్రద్ధ పెట్టాలి. ఎందుకంటే, కార్డియాక్ రిహాబిలిటేషన్ అనే చికిత్స రోగుల మరణాలను, తిరిగి ఆసుపత్రిలో చేరే అవకాశాన్ని 20-30% తగ్గిస్తుంది. అయినప్పటికీ, భారతదేశంలో ఈ సదుపాయాలు చాలా తక్కువగా ఉన్నాయి, ఈ చికిత్సలో పాల్గొనే రోగుల సంఖ్య కూడా తక్కువగా ఉంది. అధ్యయనాల ప్రకారం, ఆసుపత్రికి వెళ్లకుండా ఇంట్లోనే చేసే కార్డియాక్ రిహాబిలిటేషన్ వల్ల దూరం, ఖర్చు వంటి సమస్యలను అధిగమించవచ్చు. ప్రతి జిల్లాలో రోగుల జీవన నాణ్యతను పెంచడానికి,, వారిని బతికించడానికి కార్డియాక్ రిహాబిలిటేషన్‌లో పెట్టుబడి పెట్టడం చాలా విలువైన చర్య.

భారతదేశంలోని సర్జన్‌లు, కార్డియాలజిస్టులు, నర్సులు, ఇతర సహాయక బృందాలు ఇప్పటికే ఏమి సాధించగలమో చూపించారు. ఇప్పుడు మన ముందు ఉన్న లక్ష్యం, అత్యుత్తమ వైద్య సేవలను అందరికీ అందుబాటులోకి తీసుకురావడం. ఇందుకోసం శిక్షణ సామర్థ్యాన్ని పెంచడం, అత్యవసర వైద్య నెట్‌వర్క్‌లలో పెట్టుబడి పెట్టడం, మరిన్ని కేంద్రాలను నిర్మించడం, వాటికి గుర్తింపు తీసుకురావడం, డిశ్చార్జ్ తర్వాత సంరక్షణను తప్పనిసరి చేయడం వంటి చర్యలు తీసుకోవాలి. ఈ చర్యలు భారతదేశాన్ని కేవలం తక్కువ ఖర్చుతో కూడుకున్న వైద్య గమ్యస్థానంగానే కాకుండా, ఫలితాలు, ఆవిష్కరణలు, కరుణతో కూడిన సంరక్షణలో ప్రపంచంలోనే నంబర్ వన్‌గా నిలబెడతాయి.

## మూసి నదితీరంలో పర్యటించిన కార్వాన్ ఎమ్మెల్యే-గోల్కొండ-ఆసిఫ్‌నగర్ మండల తహసీల్దార్లు-బల్దియా అధికారులు....





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మూసినది తీరంలోకి భారీగా వరదనీరు చేరడంతో ఒక్కసారిగా కార్వాన్ నియోజకవర్గంలోని మూసినది తీరంలోగల లంగర్‌హౌజ్,బాపూఘాట్,అంబేద్కర్‌నగర్,జియాగూడ,కేశవస్వామినగర్,కేసరి హనుమాన్,మొఘల్‌నగర్,గిర్మాపల్లి,పురానాపూల్ తదితర ప్రాంతాలు,లోతట్టు ప్రాంతాలు జలమయం కావడంతో శనివారం ఉదయం కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ ప్రత్యేకంగా గోల్కొండ మండల తహసిల్దార్ దండు అహల్య,ఆసిఫ్‌నగర్ మండల తహసిల్దార్ సిరిప్రగడ జ్యోతి,బల్దియా సర్కిల్ -13 డి.ఎం.సి.మహ్మద్ సైఫుల్లా,ట్రాన్స్‌కో డి.ఈ. సుధీర్‌లతోపాటు స్థానిక కార్పొరేటర్లతోకల్సి మూసినది తీర ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా బస్తీవాసులను,లోతట్టు ప్రాంతాల్లో పర్యటించి, స్థానికులు ఏదుర్కొంటున్న సమస్యలను స్వయంగా అడిగితెలుసుకున్నారు. వరదల కారణంగా తమ ఇల్లు కూలిపోవడం,వాహనాలు,వస్తువులు వరదనీటిలో కొట్టుకుపోయావని, ఇళ్ళలోఉన్న అన్ని వస్తువులు వరదలో కొట్టుకుపోయావని,తమకు ఆర్ధిక సహాయం అందజేసి ఆదుకోవాలని వరద బాధితులు ఏమ్మెల్యేకు మొరపెట్టుకున్నారు. వరద బాధితులకు ప్రభుత్వం తరపున పూర్తి సహాయం అందజేస్తామని ఆయన హామీ ఇచ్చారు. మూసినదికి వరదముప్పును గుర్తించి,ముందు జాగ్రత్త చర్యగా శుక్రవారమే గోల్కొండ,ఆసిఫ్‌నగర్ మండల తహసిల్దార్లు ప్రత్యేక చొరవ తీసుకుని మూసినదితీర ప్రాంతంలో నివసిస్తున్న వారిని అక్కడినుంచి తరలించి, వారికి స్థానికంగానే తాత్కలికంగా పునరావాసం కల్పించారు. ఈ పర్యటనలో రెవెన్యూ, బల్దియా, హైడ్రా, రెవెన్యూ,జలమండలి,విద్యుత్ తదితర విభాగాల అధికార,సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా బతుకమ్మ వేడుకలు





హయత్ నగర్, మేజర్ న్యూస్ః రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ సంబరాలు హస్తినాపురం పరిధిలోని జి.ఎస్.ఆర్ కాన్ఫరెన్స్ హాల్లో ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ పండుగ సంబరాల సందర్భంగా పోలీసు మహిళా సిబ్బంది అందరూ కలిసిమెలిసి ఆడుతూ బతుకమ్మ సంబరాలను జరుపుకొన్నారు. ఈ కార్యక్రమానికి ఎల్బీనగర్ డీసీపీ ప్రవీణ్ కుమార్, క్రైమ్ డీసీపీ అరవింద్ బాబు, మహేశ్వరం డీసీపీ సునీతా రెడ్డి, ఎస్ఓటి డీసీపీ రమణారెడ్డి, అడ్మిన్ డీసీపీ ఇందిరా, డీసీపీ విమెన్ సేఫ్టీ ఉషా రాణి, సైబర్ క్రైమ్స్ డీసీపీ నాగలక్ష్మి, డీసీపీలు ట్రాఫిక్ మనోహర్, శ్రీనివాసులు, హెడ్ క్వార్టర్ డీసీపీ శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వే ఆఫ్ ఇండియాలో స్వచ్ఛతాహీ సేవ స్వచ్ఛోత్సవ్






హయత్ నగర్, మేజర్ న్యూస్ః ఎల్బీనగర్ నియోజకవర్గం జీఎస్ఐ జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా క్యాంపస్‌లో శనివారం స్వచ్ఛత హి సేవ %-% స్వచ్ఛోత్సవ్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి హాజరుకాగా, ఆయనతో కలిసి జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి, బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి క్యాంపస్‌లో వేస్ట్ టు వెల్త్ మోడల్స్‌ను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం జీఎస్ ఐలోని పారిశుద్ధ కార్మికులకు జీఎస్ ఐ ఆధ్వర్యంలో అందించిన పారిశుద్ధ్య కిట్లను పంపిణీ చేసి, సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ రంగారెడ్డి (అర్బన్) జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి,కొత్త రవీందర్ గౌడ్, బీజేపీ కార్పొరేటర్లు చింతల అరుణ, సురేంద్రనాథ్ యాదవ్, కళ్లెం నవజీవన్ రెడ్డి, బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి, నాయికోటి పవన్ కుమార్, జీహెచ్ఎంసీ అధికారులు, పారిశుధ్య కార్మికులు, బీజేపీ నాయకులు, స్థానిక కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## వనస్థలిపురంలో వైభవంగా జరుగుతున్న శ్రీ వారి బ్రహ్మోత్సవాలు

### విశేషంగా హాజరవుతున్న భక్తులు - ప్రత్యేక హోమాలు





వనస్థలిపురం, మేజర్ న్యూస్ః వనస్థలిపురం సచివాల యనగర్‌లోని శ్రీశ్రీశ్రీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. భక్తులు విశేషంగా హాజరై స్వామి వారి ప్రత్యేక పూజలు,హోమ కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. ఉత్సవాలలో భాగంగా శనివారం ఉదయం స్వామి వారికి సవర్ణ పుష్పార్చన, ఉత్సవ మూర్తులకు అభిషేకము, నవగ్రహ హోమము, కల్పవృక్ష వాహనంపై తిరువీధి ఉత్సవం, సాయంకాలం యాగశాల నందు పంచసూక్త హోమం, గరుఢ వాహనంపై స్వామి వారి తిరువీధి ఉత్సవం కార్యక్రమాలు గణంగా నిర్వహించారు. రాత్రి బ్రహ్మశ్రీ పశర్లపాటి శ్రీనివాసబంగారయ్య శర్మచే నిర్వహించిన నిత్యజీవితంలో వేదాంత ధోరణి ప్రవచన కార్యక్రమం ఆహుతులను ఆకట్టుకుంది. ఉత్సవాలలో భాగంగా ఆదివారం అష్టాదళ పాద పద్మార్చన కార్యక్రమం, శ్రీవారి ప్రత్యేక కళ్యాణ మహోత్సవం కార్యక్రమాలు జరుగుతాయని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఈ సందర్భంగా ఆలయ కమిటి చైర్మన్ కొలిశెట్టి సంజయ్‌కుమార్, కార్యదర్శి సత్యనారాయణలు తెలిపారు.

# పిల్లల గుండెలకు కిమ్స్ కడల్స్ అండదండలు అద్భుతం



- అన్ని సమస్యలకూ ఇక్కడ చక్కటి పరిష్కారం
- టాలీవుడ్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్
- పిల్లలకు గుండె సమస్య ఉందని అబార్షన్లు వద్దు
- వాళ్లను కాపాడి ఆరోగ్యంగా అందించే బాధ్యత మాది
- కిమ్స్ ఆస్పత్రి క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ బాబు ఎస్ మదార్కర్
- కిమ్స్ ఆస్పత్రిలో ఘనంగా గుండె దినోత్సవం



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : తమ కన్నపిల్లలకు గుండెలో ఏదైనా సమస్య ఉందంటే ఆ తల్లిదండ్రుల గుండెలు పగిలినంత పనవుతుంది. కాళ్ల కింద భూమి కంపిస్తుంది. ఏం చేయాలో, చికిత్స ఎలా చేయించాలో, అసలు ప్రాణాలు నిలబడతాయో లేదోనన్న ఆందోళన వారిని ఆలోచించనివ్వదు. కానీ.. మీరు అస్సలు అంత ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. సమస్య ఉందని తెలియగానే కిమ్స్ కడల్స్ ఆస్పత్రికి తీసుకురండి. వాళ్ల అనారోగ్యాన్ని పూర్తిగా నయంచేసి వారిని సంపూర్ణారోగ్యంతో తిరిగి మీ చేతుల్లో పెడతారు. పిల్లలు నవ్వుతూ తుళ్లుతూ ఆడుకుంటూ మీ దగ్గరకు వస్తారు. ఇలా గుండె సమస్యలను జయించి పీడియాట్రిక్ వారియర్లుగా నిలిచి, చదువుల్లోను, ఆటపాటల్లో కూడా అద్భుతంగా రాణిస్తున్న ఈ పిల్లలందరినీ చూస్తే ఎంతో ముచ్చటగా ఉంది. వీరందరి ప్రాణాలు కాపాడిన వైద్యబృందానికి, కిమ్స్ ఆస్పత్రికి హ్యాట్సాఫ్ అని ప్రముఖ టాలీవుడ్ హీరో బెల్లంకొండ సాయిశ్రీనివాస్ అన్నారు. కిమ్స్ ఆస్పత్రిలో నిర్వహించిన ప్రపంచ గుండె దినోత్సవం సంబరాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడడంతో పాటు పలువురు పీడియాట్రిక్ వారియర్స్‌ను, వాళ్ల తల్లిదండ్రులను సత్కరించారు.

ఈ సందర్భంగా కిమ్స్ కడల్స్ సికింద్రాబాద్ క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ బాబు ఎస్. మదార్కర్ మాట్లాడుతూ, “ప్రతిసారీ గుండెదినోత్సవం అంటే అందరూ పెద్దవాళ్ల గురించే ఆలోచిస్తారు. కానీ ఇప్పుడు ఇక్కడ మాత్రం మేం పిల్లల గుండె సమస్యల గురించి చర్చించాలని ఈ కార్యక్రమం ఏర్పాటుచేశాం. పిల్లలకు ఏవైనా గుండె సమస్యలు ఉంటే అవి పుట్టుకతోనే బయటపడతాయి. గుండె సమస్యతో పుడితే పిల్లలు బతికేందుకు చాలా సమస్యలుంటాయి. వాళ్ల శరీరం నీలంగా అయిపోతుంది, గుండె నుంచి శరీర భాగాలకు తగినంతగా రక్తం సరఫరా కాదు. దాంతో చాలా అనిశ్చితి ఏర్పడుతుంది. కిమ్స్ కడల్స్ ఆస్పత్రిలో చాలామంది పిల్లలు గుండె సమస్యలతో వచ్చారు. వాళ్లకు ఇక్కడ చికిత్సలు లభించాయి.

పీడియాట్రిక్ కార్డియాక్ సర్జన్ డా. అనిల్ మాట్లాడుతూ గత పదేళ్లలో చాలామంది వారియర్స్ ఈ సమస్యలతో పోరాడి విజయవంతంగా ముందుకెళ్లారు. అందుకే ఈ రోజును పీడియాట్రిక్ కార్డియాక్ వారియర్స్ డేగా మేం జరుపుకొంటున్నాం వెంటిలేటర్, ఎక్మో, హార్ట్ లంగ్ మిషన్ ఇలాంటి వాటి మీద ఉండి, శస్త్రచికిత్సలు చేయించుకుని ఇప్పుడు పూర్తి ఆరోగ్యంతో ఉన్నవారిని సత్కరిస్తున్నాం. వాళ్లు వివిధ రంగాల్లో మంచి నైపుణ్యం కనబరుస్తున్నారు. చదువులో ముందంజలో ఉంటున్నారు, ఈత, ఆట పాటలు, డాన్సులు ఇంకా చాలా చేస్తున్నారు. అందుకే ఈ వారియర్లను గౌరవించాలని అనుకున్నాం. పిల్లల తల్లిదండ్రులు కూడా చాలా కష్టాలు ఎదుర్కొన్నా, అలాగే నిలబడ్డారు. తమ పిల్లలకు అండగా నిలిచారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో పిల్లలు ఎవరికైనా ఎలాంటి గుండె సమస్య వచ్చినా నిర్భయంగా తీసుకురావచ్చు. వారికి అంతర్జాతీయ స్థాయి వైద్యం అందించి కాపాడే బాధ్యత మాది” అని తెలిపారు.

పీడియాట్రిక్ కార్టియాలజిస్ట్ డా. సుధీప్ వర్మ మాట్లాడుతూ “పిల్లలకు గుండె సమస్య ఉందని తెలియగానే తల్లిదండ్రుల గుండె పగిలినంత పని అవుతుంది. వాళ్లకు చాలా అనుమానాలు, అనిశ్చిత పరిస్థితి ఏర్పడుతుంది. అలాంటి విషమ పరిస్థితుల్లో ధైర్యంగా నిలబడి, పిల్లలకు నయం చేయించడానికి ఎంతో కష్టపడిన తల్లిదండ్రులకు కూడా ధన్యవాదాలు. సాధారణ ప్రజలకు కూడా కొన్ని విషయాల్లో అవగాహన కల్పించాలనుకుంటున్నాం. కిమ్స్ కడల్స్ ఆస్పత్రిలో మాకు అంతర్జాతీయ స్థాయి టెక్నాలజీ, సదుపాయాలు, వైద్య పరికరాలు, నిపుణులైన వైద్యులు ఉండడంతో ఎలాంటి సంక్లిష్ట పరిస్థితి అయినా పీడియాట్రిక్ కార్డియాక్ సర్జన్లు, పీడియాట్రిక్ కార్డియాలజిస్టులు, ఇంకా చాలామంది ఉన్నారు. పిల్లలకు గుండె సమస్య ఏదైనా వచ్చిందనగానే ఖంగారు పడక్కర్లేదు. కిమ్స్ కడల్స్ ఆస్పత్రికి తీసుకొస్తే అది ఎంతటి సంక్లిష్టమైనదైనా ఇక్కడ నిపుణులైన వైద్యుల చేతుల్లో చక్కగా నయమవుతారు. కొన్నిసార్లు గర్భంలో ఉన్నప్పుడే పిల్లలకు గుండె సమస్యలు బయటపడతాయి. అలాంటప్పుడు కొంతమంది తల్లిదండ్రులు అబార్షన్ చేయించుకోవాలని అనుకుంటారు. కానీ అలాంటి తొందరపాటు నిర్ణయాలు వద్దు.

అన్ని రకాల గుండె సమస్యలకూ పరిష్కారాలు ఉన్నాయి. పిల్లలను పుట్టనివ్వండి, వాళ్లను కాపాడి పూర్తి ఆరోగ్యంతో మీకు అప్పగించే బాధ్యత మాది. పిల్లల్లో గుండె సమస్యలు సంక్లిష్టమైనవే గానీ, సరైన సమయానికి తీసుకొస్తే ఎంత ఇబ్బంది అయినా నయం చేయగలం” అని ఆస్పత్రికి చెందిన డాక్టర్ గౌతమి, సర్జరీ అయిన తర్వాత ఐసీయూలో ఉన్న పిల్లలను కంటికి రెప్పలా కాపాడుకున్న పీడియాట్రిక్ కార్డియాక్ ఇన్టెంటివిస్ట్ నాగరాజన్ చెప్పారు.

# పెద్దాపూర్ పంప్ హౌస్‌ను సందర్శించిన జలమండలి ఎండీ

- భారీ వర్షాలకు పెద్దాపూర్‌లోని పంపు హౌస్ లోకి వరద నీరు
- జలమండలి అధికారులతో కలిసి పునరుద్ధరణ పనులు సందర్శించిన ఎండీ అశోక్ రెడ్డి







హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు హైదరాబాద్ నగరానికి మంచినీటి సరఫరా చేస్తున్న మంజీరా పథకంలోని పెద్దాపూర్ లోని జలమండలి మంచి నీటి శుద్ధి కేంద్రంలోని పేస్-3 పంప్ హౌస్ లోకి వరద నీరు చేరింది. దీంతో జలమండలి ఎండీ అశోక్ రెడ్డి ఉన్నతాధికారులతో కలిసి పంపు హౌస్ ను సందర్శించి పునరుద్ధరణ పనులను సమీక్షించారు. ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ... పెద్దాపూర్ చుట్టుపక్కల ప్రాంతాల్లో కురిసిన అకాల వర్షాలకు పంపు హౌస్ లోకి వరద చేరడంతో ముందస్తు జాగ్రత్తగా పంపింగ్ ప్రక్రియను నిలిపివేసిన్నట్టు.. అలాగే పంపు హౌస్ నుంచి నీటిని తోడి పునరుద్ధరణ పనులు చేపట్టినట్టు చెప్పారు. దీనివల్ల హైదరాబాద్ లోని కొన్ని ప్రాంతాల్లో మంచినీటి సరఫరా అంతరాయం ఏర్పడిందని, దీనికి ప్రత్యామ్నా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎండీ చెప్పారు. భారీ వర్షపాతం కారణంగా గంటల వ్యవధిలో దాదాపు 120 మి.మీ. వర్షం కురవడంతో తొగరిపల్లి వాగు పొంగి ప్రవహించి పెద్దాపూర్ ఫేజ్-3 పంప్‌హౌస్, సబ్‌స్టేషన్ లోకి వరద నీరు చేరిందని వివరించారు.

పంపు హౌస్ లోకి వరద నీరు చేరి హైదరాబాద్ కు నీటిని పంపింగ్ చేసే పేస్-3 పంపులు నీట మునిగాయని, దీనివలన 34 ఎంజీడీల తాగునీరు తగ్గుతుంది. ఈ వరద నీటిని తోడి బయటకి పంపింగ్ ప్రక్రియ జరుగుతోందని, పంపులను విప్పి వర్క్‌షాప్‌కు తరలించి మరమ్మత్తులు చేపడతారని చెప్పారు. పునరుద్ధరణ పనులు అనంతరం యధావిధిగా పంపింగ్ మొదలవుతుందని ఆయన చెప్పారు. ఈ పునరుద్ధరణ పనులు పూర్తి చేసి తిరిగి పంపింగ్ చేయడానికి మరో 48 గంటలు పడుతుందని, మంచినీటి సరఫరా ప్రభావిత ప్రాంతాల్లో ఇతర మార్గాల ద్వారా మంచినీటిని అందిస్తున్నట్లు ఈ సందర్భంగా ఎండీ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జలమండలి టెక్నికల్ డైరెక్టర్ సుదర్శన్, ట్రాన్సుమిషన్ సీజీఎం బ్రిజేష్, ట్రాన్స్మిషన్, ఎలక్ట్రికల్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

## కరెంటు తీగలపై పడిన చెట్లకొమ్మలను తొలగించాలి : కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వర్షాలకు విరిగిన చెట్లకొమ్మలు కరెంటు తీగలపై పడి ప్రమాదకరంగా ఉన్నందున వెంటనే వాటిని తొలగించాలని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ అధికారులను కోరారు. శనివారం ఆయన ఈస్ట్ ఆనంద్ బాగ్ డివి జన్ పరిధిలోని కస్తూరీబానగర్ లో పర్య టించి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు చెట్టుకొమ్మలు విరిగి సమీప కరెంటు తీగల మీద పడి ఎర్తింగ్ వస్తుండటంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారని వెంటనే వాటిని తొలగించాలని సంబంధిత అధికారు లను ఆదేశించారు. కార్పొరేటర్ ఆదేశాలు మేరకు సంబంధించిన సిబ్బంది వచ్చి చెట్ల కొమ్మలను తొలగించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఏఈ వెంకట్ రెడ్డి, హార్టి కల్చర్ విభాగం వెంకటేష్, బాబు, స్థానికులు హబీబుద్దీన్, బాలకృష్ణ, కృష్ణవేణి, ముంతాజ్, మునవీర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నల్ల పోచమ్మ దేవాలయంలో అన్నదానం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని సంగీత నగర్ లో గల నల్ల శ్రీ పోచమ్మ దేవాలయంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అశేష భక్తుజనం పాల్గొన్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కొమ్ము సత్తయ్య, ఆలయ కమిటీ అధ్యక్షులు కొమ్ము రాజా, ఇతర ఆలయ కమిటీ సభ్యులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## ది చైల్డ్ హూ నెవర్ న్యూ పుస్తకావిష్కరణ




గచ్చిబౌలి మేజర్ న్యూస్ : హైదరాబాద్‌లో గచ్చిబౌలి హయత్ హెూటల్‌లో మద్రాస్ రీడింగ్ కంపెనీ ఆధ్వర్యంలో మంగళవారం, సెప్టెంబర్ 30న మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 5 గంటల వరకు రచయిత మధు రంగనాథన్ రాసిన ది చైల్డ్ హూ నెవర్ న్యూ పుస్తకంపై ప్రత్యేక కార్యక్రమం జరగనుంది, ఇందులో మధు రంగనాథన్‌తో పాటు మద్రాస్ రీడింగ్ కంపెనీ వ్యవస్థాపకురాలు, బుక్ రిపోర్టర్ మరియు ప్రత్యేక అవసరాలు ఉన్న బిడ్డ తల్లి అయిన ఉపాసన మహ్తానీ పాల్గొంటారు. ఈ సంభాషణలో ఇద్దరు తల్లులు తమ వ్యక్తిగత అనుభవాలను పంచుకుంటూ ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లల జీవిత ప్రయాణం, సవాళ్లు, తల్లిదండ్రుల ఆత్మస్థైర్యం, మరియు సమాజంలో అవగాహన పెంపొందించాల్సిన అవసరంపై చర్చించనున్నారు. ది చైల్డ్ హూ నెవర్ న్యూ పుస్తకంలో రచయిత మధు రంగనాథన్ తన కూతురు సితార జన్మం నుండి ఇప్పటి వరకు ఎదుర్కొన్న కఠినమైన పరిస్థితులను, ఆమె చూపిన అద్భుతమైన ధైర్యాన్ని హృదయాన్ని కదిలించే శైలిలో ఆవిష్కరించారు. జన్మించిన కొద్దిసమయానికే టోక్సోప్లాస్మోసిస్ వ్యాధి నిర్ధారణ అయిన సితారకు వైద్యులు తక్కువ ఆయుష్షు ఉంటుందని చెప్పినా, తల్లి ప్రేమ, ఆశ, మరియు నిస్సహాయత మధ్య ధైర్యంగా ముందుకు సాగిన సితార జీవితం అనేక తల్లిదండ్రులకు ప్రేరణగా నిలుస్తుంది. ఈ పుస్తకం వికలాంగతలతో బాధపడే పిల్లల తల్లిదండ్రులకు మాత్రమే కాదు, ప్రతి కుటుంబానికి, ప్రతి మహిళకు, ప్రతి సంరక్షకునికీ ఒక మానసిక బలాన్ని నింపే గ్రంథంగా నిలుస్తుంది. ఈ కార్యక్రమం హైదరాబాద్ నగరంలో ప్రత్యేక అవసరాల పిల్లల సంరక్షణలో పాల్గొంటున్న సంస్థలను, కుటుంబాలను, మరియు సాధారణ ప్రజలను ఒక వేదికపైకి తీసుకురావడమే కాకుండా, సమాజంలో సానుభూతి, మద్దతు, మరియు సమగ్రతను పెంపొందించాలనే లక్ష్యంతో మద్రాస్ రీడింగ్ కంపెనీ ఈ సంభాషణను నిర్వహిస్తోంది.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు



▶▶ పద్మశాలి అభివృద్ధికి కృషి

▶▶ త్వరలో పద్మశాలీల సమావేశం ఏర్పాటు

▶▶ బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 27 : స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయడానికి జీవో 9 విడుదల చేసినట్లు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రాజకీయాల్లోనే కాకుండా భవిష్యత్తులో విద్య, ఉద్యోగాల్లో కూడా 42 శాతం రిజర్వేషన్లు సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. శనివారం రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ఉత్సవ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో స్వతంత్ర సమరయోధులు కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో పురుడు పోసుకున్న అన్ని ప్రజా ఉద్యమాలకు ప్రత్యక్ష సాక్షి కొండ లక్ష్మణ్ బాపూజీ అని తెలిపారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం తెలంగాణ ఉద్యమం పరస్పరం పెనవేసుకున్నాయని పేర్కొన్నారు . రాష్ట్రం ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కుల గణన నిర్వహించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని శాసనసభలో చట్టం చేసి రాష్ట్రపతి, గవర్నర్ కు పంపినట్లు వివరించారు. రిజర్వేషన్లను కాపాడుకోవాలని అందుకోసం బీసీ సంఘాలు ఐక్య కార్యచరణ తీసుకోవాలని పొన్నం పిలుపునిచ్చారు. పద్మశాలీల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని త్వరలోనే పద్మశాలీలతో సమావేశం ఏర్పాటు చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, మినరల్ కార్పొరేషన్ చైర్మన్ ఇరవర్తి అనిల్, మేయర్ విజయలక్ష్మి, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, అఖిల భారత పద్మశాలి సంఘం నేతలు కామర్థపు మురళి, అవ్వారి భాస్కర్, జగన్నాథం, ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టీల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం 12 వేల కోట్లు ఖర్చు చేసింది – కేటీఆర్

▶▶ ఓట్ చోర్ అంటున్న కాంగ్రేస్ ఎమ్మెల్యేల చోరికి పాల్పడుతుందని విమర్శ ▶▶ మాయ మాటలు చెప్పి అధికారం చెలాయిస్తున్న కాంగ్రేస్ పార్టీకి తగిన గుణ పాఠం చెప్పాలని పిలుపు





రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. కాంగ్రేస్ పార్టీ అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలో జనాభాకు అనుగుణంగా ముస్లిం మైనార్టీల సంక్షేమాన్ని పట్టించుకున్న పాపాన పోలేదు కాని గత 9 యేండ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ 12 వెయిల కోట్లు ఖర్చు చేశారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మజీ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. డివిజన్ పరిధిలోని గంగానగర్‌లో ముస్లిం మత పెద్ద అల్లామ మౌలాన అహమ్మద్ నక్షుంది నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ హైదరాబాద్‌కు సమానంగా రాష్ట్రమంతా అభివృద్ధి చెందాలన్నదే బీఆర్ఎస్ పార్టీ సంకల్పం ఆ దిశగా కేసీఆర్ కార్యచరణ రూపొందించుకున్నారు. దురదృష్టవశాత్తు అధికారం కోల్పవడంతో అభివృద్ధి కుంటపడడంతో పాటు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం నేను వెల్తున్న ప్రతీచోట ప్రజలు వ్యక్తపరచడం చాలా బాధను కలిగిస్తుంది. యోగీ ఆదిత్యనాథ్ అక్కడ బుల్డోజర్ పాలన సాగిస్తుంటె ఇక్కడ రేవంత్ రెడ్డి హైడ్రా పాలనలో పేదమధ్య తరగతి ప్రజలు తమ గూడును కోల్పొయి రోడ్డున పడుతున్నారు. హైడ్రాకు కాంగ్రేస్ నేతల నివాసాలు కూల్చడం ధైర్యం లేక పేద ప్రజల కడుపులు కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చుడు ఏమో గాని ఉన్న ఇంటిని కూల్చడం ఏమిటని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ అమలు పరిచిన సంక్షేమ పథకాల కారణంగ రైతులు, అన్ని వర్గాలు, అన్ని మతాల ప్రజలు ధైర్యంగ ఉంటే మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రేస్ ప్రభుత్వం నేడు రాష్ట్ర ప్రజలకు మొండి చేయి చూపిస్తున్న వాస్తవాన్ని గ్రహించాలని సూచిస్తు ఈ ఎన్నికల్లో విజయం సాధిస్తే అధికారంలోకి రాము కాని కాంగ్రేస్ ప్రభుత్వం అవలంభిస్తున్న మోసపూరిత పాలనకు చరమగీతం పాడడానికి మొదటి అడుగు పడుతుందన్నారు. ఓట్ చోర్ అంటున్న కాంగ్రేస్ నేడు ఎమ్మెల్యేల చోరికి పాల్పడుతుందని దుయ్యబట్టారు. బీజేపికి బీఆర్ఎస్‌కి దోస్తి అంటున్నారు. ఈడీ చేసిన దాడిలో కాంగ్రేస్ పార్టీ నేతల ఇండ్లలో లభ్యమైన ఆస్తుల వివరాలు కేంద్ర ప్రభుత్వం బయటికి పొక్కనీయడం లేదంటే దోస్త్ ఎవ్వరికో రాష్ట్ర ప్రజలకు తెలసు. గత 15 యేండ్లుగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజల వెన్నంట ఉండి వారి సంక్షేమానికి అలాగే అభివృద్ధికి కృషి చేసిన దివంగత నేత మాగంటి గోపీనాథ్‌ను గౌరవిస్తు ఆయన సతీమణి సునితా మాగంటికి కేసీఆర్ టికెట్ కేటాయించారు. రానున్న ఎన్నికల్లో సునిత విజయానికి తమ సహాకారం అంధించాలని అక్కడ ఉన్న ముస్లిం మత పెద్దలకు, పార్టీ నేతలకు కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. నక్షుంది మాట్లాడుతూ నేను దేశాలు, రాష్ట్రాలు పర్యటిస్తాను కాని తెలంగాణలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు పరిచిన షాదీముభారక్, కళ్యాణలక్ష్మి లాంటి జనరంజక పథకాలు ఎక్కడా చూడలేదు. పేద కుటంబాలకు చెందిన ఆడపడుచులు తమ వివాహాలకు ప్రభుత్వం సహాకారం అందిస్తుంది అన్న నమ్మకంతో ఉన్న వారికి నేడు ఆ ఫలితం దక్కకపోవడం ఎమిటో అర్ధం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తు మనమంతా అండగా ఉంటే కేటీఆర్ నేడు ఇక్కడకు వచ్చారు రానున్న రోజులలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి కేసీఆర్, కేటీఆర్ శాసనసభలో కూర్చుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ హోం మంత్రి మహమూద్ అలీ, ఎంఎల్‌సీ శ్రీనివాస్ రెడ్డి, వక్ఫ్ బోర్డ్ మాజీ చైర్మెన్ మసిఉల్లా ఖాన్, నేతలు సోయల్, హర్షద్ అలీ ఖాన్, బీఆర్ఎస్ పార్టీ హెచ్ఎఫ్‌నగర్ పేజ్ –2 బస్తీ అధ్యక్ష్యులు అబ్దుల్ ఘని, ముస్లిం మత పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈస్ట్ ఆనంద్ బాగ్ ఆర్‌యుబీ వద్ద ఫుట్ పాత్ ఏర్పాటు చేయాలి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఈస్ట్ ఆనంద్ బాగ్ ఆర్ యుబీ వద్ద ఫుట్ పాత్ లేక పోవడంతో పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని , ఇక్కడ ప్రజల ఇబ్బందుల ను గుర్తించి ఇరు వైపులా ఫుట్ పాత్ నిర్మా ణానికి చర్యలు తీసుకోవాలని వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి కోరారు. అదే విధంగా ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని ఆమె కోరారు. శనివారం ఈస్ట్ ఆనంద్ బాగ్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసి యేషన్ అధ్యక్షుడు షేక్ ముంతిజామ్, ప్రధాన కార్యదర్శి ఎస్ వీ ఎస్ సుబ్రహ్మణ్యంలు ఈ సమస్యలను కార్పొరేటర్ రాజ్యలక్ష్మి దృష్టికి తీసుకుని వచ్చారు. దీనికి వెంటనే స్పందిం చిన ఆమె, వారిని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ దగ్గరకు తీసుకుని వెళ్లి ఆయా సమస్యలను వివరించారు. దీనికి ఎంపీ సానుకూలంగా స్పందించి, తప్పకుండా సమస్యలు పరిష్కారం చేస్తానని హామీ నిచ్చారు.

## అమ్మవారి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలి : ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్, మేజర్‌న్యూస్: అమ్మవారి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం కాప్రా డివిజన్‌లో అమ్మవారి మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్, కాలని వాసులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఉప్పల్‌లో పిజెఆర్ ధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యమ ప్రస్థానం స్ఫూర్తిదాయకం

**జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్**





హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ నిస్వార్థ సేవలు, ఉద్యమ ప్రస్థానం అందరికీ స్ఫూర్తిదాయకమని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ అన్నారు.

శనివారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి కమిషనర్, అధికారులు పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ మాట్లాడుతూ ... మహాత్మా గాంధీ స్ఫూర్తితో దేశ స్వాతంత్ర్యోద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ పాల్గొని అదే విలువలను జీవితాంతం పాటించారన్నారు.

తెలంగాణలో పురుడుపోసుకున్న తెలంగాణ స్వరాష్ట్ర సాధన ఉద్యమం సహా అనేక ప్రజా ఉద్యమాలకు ఆయన ప్రత్యక్ష సాక్షి గా, మూడు తరాలకు వారధిగా నిలిచారని కమిషనర్ కొనియాడారు .కార్యక్రమంలో అదనపు కమిషనర్ లు రఘు ప్రసాద్, వేణు గోపాల్, అదనపు ఎస్పీ నరసింహ రెడ్డి, చీఫ్ ఇంజనీర్ సహదేవ్ రత్నాకర్, అదనపు సీసిపి గంగాధర్,పిఆర్ఓ మామిండ్ల దశరథం తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ, దసరా పండుగ కానుకగా చీరలు పంపిణీ చేసిన బీఆర్ ఎస్ నేత ఏకే మురుగేష్





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: బతుకమ్మ, దసరా పండుగ కానుకగా బీఆర్ఎస్ సీని యర్ నేత తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ కార్పొరేటర్ ఏకే మురుగేష్ శనివారం ఈస్ట్ ఆనంద్ బాగ్ 139 డివిజన్ లోని తన నివాసం వద్ద జీహెచ్ ఎంసీ పారిశుద్ధ్య కార్మికులకు, ఆశ వర్కర్లుకు, అంగన్వాడీ వర్కర్లుకు, పేద మహిళలకు చీరలుపంపిణీ చేశారు. ఈ సందర్భంగా మురుగేష్ మాట్లా డుతూ.. తెలుగు వారికి దసరా పెద్ద పండుగ అన్నారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీకైన బతుకమ్మ పండుగ అంటే మహిళలకు ఎంతో ఇష్టమని ఈ పండుగలను అందరూ కలిసి మెలిసి ఆనందంగా జరుపుకోవాలన్నారు. ముఖ్యంగా పేదలు కొత్త బట్టలు ధరించి పండుగను ఘనంగా జరుపుకోవాలనే ఉద్దే శ్యంతో ఈ పండుగల సందర్భంగా ఓ అన్నగా పేదింటి ఆడబిడ్డలకు సంప్రదాయం ప్రకారం చీరలను పంపిణీ చేసినట్లు ఆయన చెప్పా రు. ఈ సందర్భంగా ఈస్ట్ ఆనంద్ బాగ్ 139 డివిజన్ ప్రజలకు దసరా, బతుకమ్మ పండు గల శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్ నాయకురాళ్ళు వైశాలి, రంగమ్మ ,లక్ష్మీ ఆనంద్, శారదా, వసంత, కవిత, బాలమణి ,సంతోషి,కాంచన, సీని యర్ నాయకులు ఉమాపతి, ఇప్పల వెంక టేష్, ఎస్.నర్సింగ్, శ్రీకాంత్ యాదవ్, ఓం రాజు, వై.సంతోష్, నవీన్, విష్ణు,బాబురావు, మురళి, రాజేష్, భారత్, ములుగు మల్లేష్, తిరుపతి, గఫూర్ బాయ్, సంజీవ్, సాయి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన జయంతి నివాళులు



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ప్రఖ్యాత స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ సాధన ఉద్యమ పితామహుడు, ప్రజాసేవకు ప్రతీకగా నిలిచిన దివంగత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతిని పురస్కరించుకొని, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో ఎల్బీ స్టేడియంలో ఘనంగా జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ "సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రస్తుత ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు తగిన గుర్తింపు ఇవ్వడంలో ముందంజలో ఉందని, రాష్ట్ర నిర్మాణం కోసం తమ ప్రాణాలను అర్పించిన నేతలను భవిష్యత్ తరాలు ఆదర్శంగా తీసుకోవాలని" పిలుపునిచ్చారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణా ప్రత్యేక రాష్ట్రం కోసం జీవితాంతం పోరాడిన త్యాగధనుడని ఆయన గుర్తుచేశారు. 1915 సెప్టెంబర్ 27న ఆదిలాబాద్ జిల్లా వాంకిడి గ్రామంలో జన్మించిన బాపూజీ, స్వాతంత్ర్య సమరయోధుడిగానే కాకుండా సామాజిక న్యాయం కోసం, రైతుల హక్కుల కోసం, తెలంగాణ రాష్ట్ర హక్కుల కోసం అహర్నిశలు శ్రమించారని చెప్పారు. తన మంత్రి పదవిని తెలంగాణ కోసం త్యాగం చేసి, ఆ తరువాత ఏ పదవికీ ఆశపడని ఆదర్శ నేతగా నిలిచారని చైర్మన్ శివసేన రెడ్డి పేర్కొన్నారు. "తెలంగాణ రాష్ట్రం సాధించకముందే ఆయన లక్ష్యంగా పెట్టుకున్న తెలంగాణ స్వప్నమే చివరి శ్వాస వరకు బ్రతికించాడు" అని భావోద్వేగంతో తెలిపారు.ఈ సందర్భంగా స్పోర్ట్స్ అథారిటీ అధికారులు, కోచ్‌లు, సిబ్బంది, క్రీడాకారులు బాపూజీ చిత్రపటానికి పూలమాలలు అర్పించి నివాళులర్పించారు.కార్యక్రమం మొత్తం దేశభక్తి గీతాలు, తెలంగాణ త్యాగగీతాలతో మారుమ్రోగింది.

# జాతీయ పికిల్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతకం సాధించిన డా. సోనిబాలా దేవి

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ వైస్ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ డా. సోనిబాలా దేవి మరోసారి రాష్ట్రానికి గౌరవం తీసుకువచ్చారు. జమ్మూ నగరంలో సెప్టెంబర్ 26 నుంచి 28 వరకు జరుగుతున్న 9వ జాతీయ పికిల్‌బాల్ ఛాంపియన్‌షిప్–2025లో మహిళల సింగిల్స్ విభాగం (50 ఏజ్ గ్రూప్)లో ఆమె కాంస్య పతకాన్ని గెలుచుకున్నారు. దేశం నలుమూలల నుండి అగ్ర క్రీడాకారిణులు పాల్గొన్న ఈ పోటీల్లో, డా. సోనిబాలా దేవి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, ఫైనల్ రౌండ్ వరకు బలమైన పోటీని ఇచ్చారు. చివరికి కాంస్య పతకాన్ని అందుకొని తెలంగాణ తరపున క్రీడా ప్రపంచంలో మరో మైలురాయిని నమోదు చేశారు. డా. సోనిబాలా దేవి కేవలం పరిపాలనాధికారి మాత్రమే కాకుండా, క్రీడల పట్ల అపారమైన ఆసక్తి కలిగిన క్రీడాభిమాని కూడా కావడం విశేషం. ఆమె క్రీడా ప్రోత్సాహక చర్యల్లో, మహిళా క్రీడాకారిణుల అభివృద్ధికి, పికిల్‌బాల్ వంటి కొత్త క్రీడల ప్రాచుర్యానికి విశేష కృషి చేస్తున్నారని క్రీడా వర్గాలు అభినందిస్తున్నాయి. తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ తరపున అధికారులు, క్రీడా సంఘాలు మరియు రాష్ట్ర క్రీడాభిమానులు డా. సోనిబాలా దేవి విజయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. "మహిళల క్రీడా ప్రగతికి ఇది ప్రేరణాత్మక ఘట్టం. ఆమె విజయం రాష్ట్ర మహిళా క్రీడాకారిణులకు ఆదర్శం" అని పలువురు క్రీడా నిపుణులు ప్రశంసించారు. జమ్మూలో జరుగుతున్న ఈ ఛాంపియన్‌షిప్‌లో దేశం నలుమూలల నుండి వందలాది క్రీడాకారులు పాల్గొంటుండగా, తెలంగాణ తరపున డా. సోనిబాలా దేవి ప్రదర్శన రాష్ట్ర క్రీడా రంగానికి గర్వకారణంగా నిలిచింది.



# మౌలిక వసతులు కల్పనకు నిధులు మంజూరు చేయండి

### -గ్రేటర్ కమిషనర్‌కు కార్పొరేటర్ సునీత రాముయాదవ్ వినతి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : కాలనీలలో ప్రజలకు అవస రమైన మౌలిక వసతులు కల్పనకు తగిన నిధులు మంజూరు చేసి గౌతంనగర్ డివిజన్ అభివృద్ధికి సహకరించాలని స్థానిక కార్పొరేటర్ మేకల సునీతరాముయాదవ్ కోరారు. శనివారం ఆమె, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గౌతంనగర్ డివిజన్ పరిధిలోని పలు మురికివాడలు, కాలనీలలో అనేక అభివృద్ధి పనులు పెండింగ్ లో ఉండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఆయా పనులు ప్రారంభానికి అవసరమైన నిధులను మంజూరు చేయాలని ఆ కోరారు. దీనికి జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్, సానుకూలంగా స్పందించారని కార్పొరేటర్ మేకల సునీతరాముయాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మేకల రాముయాదవ్ తదితరులు పాల్గొన్నారు.



బోరబండ డివిజన్లోని రాజ్ నగర్ లో దేవీ శరన్నవరాత్రుల పురస్కరించుకొని నెలకొల్పిన అమ్మవారి మండపాన్ని సందర్శించిన అనంతరం అన్నదాన వితరణ కార్యక్రమంలో పాల్గొన్న మహమ్మద్ బాబా ఫసియుద్దీన్ కార్పొరేటర్ బోరబండ మరియు మాజీ డిప్యూటీ మేయర్, GHMC మరియు ఖమ్మం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మొహమ్మద్ ముస్తఫా గారు పాల్గొని అన్నదాన వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లొ బస్తీ అధ్యక్షులు చెట్టి దేవేందర్ మహేందర్ గౌడ్, సందీప్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

### 29 నుంచి తెలంగాణ సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో సంగీత నృత్యోత్సవాలు



రవీంద్రభారతి, మేజర్ న్యూస్ 27 : తెలంగాణ ప్రభుత్వ సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 29 నుంచి మూడు రోజుల పాటు రవీంద్రభారతిలో బతుకమ్మ సంబురాలు , సంగీత నృత్యోత్సవాలు నిర్వహిస్తున్నట్లు అకాడమీ చైర్ పర్సన్ ఆచార్య డాక్టర్ అలేఖ్య పుంజాల తెలిపారు. మూడు రోజులు వివిధ రాష్ట్రాలకు చెందిన కళాకారులతో జాతీయ స్థాయిలో జానపద, శాస్త్రీయ సంప్రదాయ కూచిపూడి సంగీత నృత్యోత్సవాలకు రంగం సిద్ధం చేసినట్లు శనివారం ఆమె ఒక ప్రకటనలో తెలిపారు . 29వ తేదీ సాయంత్రం ఆరున్నర గంటలకు తెలంగాణ గద్వాల్ కు చెందిన కళాకారులు తెలంగాణ జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో తోలు బొమ్మలాట ప్రదర్శిస్తారు. అనంతరం కర్ణాటక బెంగళూరుకు చెందిన నాట్యగురు వీణామూర్తి విజయ్ బృందం భక్తి శక్తి కూచిపూడి నృత్య రూపకం ప్రదర్శిస్తారు. 30వ తేదీ సాయంత్రం ఆరున్నర గంటలకు సూరంపూడి శ్రీమణి బృందం జానపద భక్తి సంగీతం అనంతరం కేరళకు చెందిన వెంపటి ప్రియాంక బృందం నవ దుర్గ కూచిపూడి నృత్యనాటిక సమర్పిస్తారు. అక్టోబర్ 1వ తేదీ సాయంత్రం ఆరున్నరకు జరిగే ముగింపు ఉత్సవాలలో సూర్యప్రకాష్, వడ్డి వరలక్ష్మి, శివశంకరరావు స్మారక సేవా సంస్థ కళాకారులు భక్తి సంగీతంతో పాటు హైదరాబాద్ కు చెందిన ప్రముఖ నాట్యగురు అరుణా భిక్షు శిష్య బృందం దేవీ దర్శనం కూచిపూడి నృత్య రూపకం ప్రదర్శిస్తారు. ఉత్సవాల్లో పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, పద్మభూషణ్ డా. కె.ఐ. వరప్రసాద్ రెడ్డి, మార్గదర్శి ఎండి శైలజా కిరణ్, సాంస్కృతిక బంధు సారిపల్లి కొండలరావు, ఎమ్మెల్యే ఎన్.పద్మావతి తదితరులు పాల్గొంటారని వివరించారు. కార్యక్రమంలో కళాభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

### సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన - సౌర విద్యుత్ వినియోగంపై అవగాహన





కూకట్ పల్లి,మేజర్ న్యూస్ :గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి అందుబాటులోని వనరులను సద్వినియోగం చేసుకోవాలని ప్రత్యేక ప్రచార కార్యక్రమాలపై కూకట్ పల్లి సర్కిల్ విద్యుత్ అధికారులు అవగాహన సదస్సును నిర్వహించి స్కీం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ పథకాలు పీఎం సూర్య ఘర్ ముఫ్తా బిజిలి యోజన, పీఎం కుసుమ్ యోజన, బయోగ్యాస్, సోలార్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని టీజీఆర్ఈడిసిఓ జిల్లా అధికారి పవన్ చందు, టీజీఎస్పీడీసీఎల్ కూకట్ పల్లి ఏఈ చైతన్య, ఆల్విన్ కాలనీ ఏఈ పీర్య నాయక్ సూచించారు. ప్రధాన మంత్రి సూర్యఘర్ యోజన పథకంలో భాగంగా సోలార్ రూఫ్ టాప్స్ ఏర్పాటు చేసుకున్న వారికి కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని తెలిపారు. ఈ పథకం వలన గృహ వినియోగదారులకు అతి తక్కువ విద్యుత్ బిల్లు వస్తుందని తెలిపారు. దరఖాస్తుల కోసం %ఒ.జూఎంబతీ్ఖఫ్రఘతీ.గ్రశీజ.ఱఅ% వెబ్సైట్ ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోగలరని సూచించారు. ఈ కార్యక్రమంలో టీజీఆర్ఈడిసిఓ ఫీల్డ్ ఆఫీసర్ ఓంప్రకాష్, టీజీఎస్పీడీసీఎల్ సిబ్బంది, కూకట్‌పల్లి నగర వాసులు పాల్గొన్నారు

## అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు అందరూ సంతోషంగా ఉండాలి : మాజీ కార్పొరేటర్ ఏకే మురుగేష్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు అందరూ సంతోషంగా ఉండాలని మాజీ కార్పొరేటర్, బీఆర్ ఎస్ సీనియర్ నేత ఏకే మురుగేష్ అన్నారు. శనివారం ఆయన, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివి జన్ పరిధిలోని తాళ్ల బస్తి లో అమ్మ వారి మండపాన్ని సందర్శించారు. ప్రత్యేక పూజ లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకు న్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు, ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించా రు.భక్తుల కోసం ఏర్పా టు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాబురావు, ఓంరాజ్,శరాజేష్, విష్ణు, గిగెందర్ సింగ్, బాలమణి, బీఆర్ ఎస్ నాయకులు శ్రీకాంత్, వెంకట్, సంతోష్, తిరు పతి, నవీన్, రాజేష్, భరత్, వెంకటేష్, మహి ళా నాయకురాళ్ళు వైశాలి, శారద, కాంచన తదితరులు పాల్గొన్నారు.

# హరిహరపురం త్రిశక్తి దేవాలయంలో వైభవంగా శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌:బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీ త్రిశక్తి దేవస్థానంలో శ్రీ దేవీ నవరాత్రోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా ఆరవ రోజు శ్రీ మహా దుర్గాదేవిని శ్రీ లలిత దేవిగా, శ్రీ మహా సరస్వతి దేవిని శ్రీ అన్నపూర్ణ దేవిగా, శ్రీ మహాలక్ష్మి దేవిని శ్రీ ధన్యలక్ష్మి దేవిగా పురోహితులు సుధాకర్ శర్మ వారి సహాయకులు శివకుమార్, సాయిలతో కలిసి అలంకరించారు. భక్తులకు ఆలయ కమిటి సభ్యులు,

## ఆరవ రోజు ప్రత్యేక చండీ హోమము

వాలంటీర్లు పూజా కార్యక్రమాలు, తీర్ద ప్రసాదాలు ఏర్పాట్లు గావించి ప్రత్యేక చండీ హోమము కార్యక్రమం జరిపించారు. ఈ కార్యక్రమంలో సంకల్ప్ కర్త, ఆలయ చైర్మన్ డి. విజయ భాస్కర్, మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ ఎస్ నారాయణరెడ్డి, కోశాధికారి ట్రస్టీ కె. రవీంద్రకుమార్, జాయింట్ మేనేజింగ్ ట్రస్టీ గోవిందనాయక్, ఈశ్వరం ✓రావురాయుడు, వెంకటేశ్వరరావు, మురళీకృష్ణ, కౌన్సిల్ చైర్మన్ వెంకటయ్య, శ్రీరంగనాధం, వివికె మూర్తి, కోటేశ్వరరావు, ప్రసాద్, శివకాంత్, సంతోష్‌కుమార్, ఆలయ మహిళా ధర్మకర్తలు, అమ్మ వార్ల సేవకులు శ్రీమతి వనజాక్షి, శ్రీమతి శ్యామల, శ్రీమతి రజిత, శ్రీమతి సరళ, శ్రీమతి సులోచన, శ్రీమతి రమాదేవి, శ్రీమతి చంద్రకళ, శ్రీమతి శారద, శ్రీమతి మధుమతి, శ్రీమతి రాధిక,



శ్రీమతి వరలక్ష్మి, శ్రీమతి హేమ, శ్రీమతి ఉమ, శ్రీమతి సరోజిని, శ్రీమతి వరల క్ష్మి, శ్మతి అనిత తదితరులు పాల్గొన్నారు. ఉత్సవాలలో కాంగ్రెస్ పార్టీ బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ నాయకులు గణేష్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డిలు పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారని నిర్వాహకులు తెలిపారు.

# బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ ధ్వర్యంలో జాతీయ సింపోజియం



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ %ఒ% రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ రేడియేషన్ విభాగం ఆధ్వర్యంలో "మెడికల్ ఫిజిక్స్ ఆధారిత ఆవిష్కరణలు అడాప్టివ్ రేడియోథెరపీలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పాత్ర" అనే అంశంపై ఒక రోజు జాతీయ సింపోజియం నిర్వహించారు క్యాన్సర్ కేర్‌లో 25 ఏళ్ల విజయవంతమైన ప్రయాణాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఈ సింపోజియంలో దేశవ్యాప్తంగా 150 మందికి పైగా ప్రముఖ వైద్య భౌతిక శాస్త్రవేత్తలు, ఆంకాలజిస్టులు, %ూ×% నిపుణులు పాల్గొన్నారు. నిపుణుల మధ్య విజ్ఞాన మార్పిడి, చర్చలు, ఆధునిక ఆవిష్కరణలపై విశ్లేషణలతో ఈ వేదిక భవిష్యత్ క్యాన్సర్ చికిత్సకు కొత్త దారులు చూపిందని నిర్వాహకులు పేర్కొన్నారు. సింపోజియాన్ని సీఈఓ డా. కె. కృష్ణయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రేడియేషన్ విభాగం ఖచ్చితమైన ఆంకాలజీ చికిత్స అందించడంలో ముందంజలో ఉందని తెలిపారు. ఇటీవలే ఏఐ ఆధారిత హైపర్‌సైట్ ఇమేజింగ్‌తో కూడిన వేరియన్ హాల్సియాన్-ఎఫ్ ను ప్రారంభించడం సంస్థకు ఒక మైలురాయిగా నిలిచిందని, దీని ద్వారా అధిక-రిజల్యూషన్, ఖచ్చితమైన చికిత్సలు అందుబాటులోకి వచ్చాయని వివరించారు. రేడియేషన్ విభాగం హెడ్ డాక్టర్ దిలీప్ మాట్లాడుతూ, ఆసుపత్రి ప్రస్తుతం వెర్సా హెచ్డీ, టోమోథెరపీ, హాల్సియాన్-%ఖీ% వంటి లీనియర్ యాక్సిలరేటర్లతో పాటు హెచ్ డి ఆర్ బ్రాకీథెరపీ సూట్, సిటీ సిమ్యులేటర్ వంటి ఆధునిక సౌకర్యాలను అందుబాటులో ఉంచిందని తెలిపారు. ఈ సందర్భంగా పాల్గొన్న నిపుణులు, "వైద్య భౌతిక శాస్త్రం మరియు కృత్రిమ మేధస్సు కలయిక రేడియోథెరపీ విధానాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తుంది. ఇది ఖచ్చితత్వాన్ని పెంపొందించి, వ్యక్తిగతీకరించిన చికిత్సా ప్రణాళికల ద్వారా రోగి ఫలితాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కల్పన రఘునాథ్ (అసోసియేట్ డైరెక్టర్ %-% అకడమిక్స్), డాక్టర్ ఫన్నీ కోటేశ్వరరావు (మెడికల్ సూపరింటెండెంట్), డాక్టర్ టి. అనిల్ (కన్సల్టెంట్, రేడియేషన్ విభాగం)తో పాటు వైద్యులు, ఫిజిసిస్టులు, రేడియేషన్ నిపుణులు, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# మహంకాళి యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని గణేష్ నగర్ లో మహంకాళి యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపం వద్ద దేవీ నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుగుతున్నాయి. శనివారం అసోసియేషన్ వారి ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీ మౌలాలి 138 డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ అమ్మ వారిని దర్శించుకుని ఆశీర్వాదం, తీర్థ ప్రసా దాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను, నిర్వాహకులు శాలువాతో ఘనం గా సన్మానించారు. మండపం ఎదుట భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమా న్ని వినోద్ యాదవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ప్రేమ్, నిఖిల్, శివ, దుర్గేష్, సోను, జితేందర్, రాజు, గోపి,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నరసింహ, మల్లేష్, జగదీష్, యూత్ కాంగ్రెస్ అజయ్, మహిళా నాయకురాలు పద్మ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ లో తొలిసారిగా ఐఎంసీ లేడీస్ వింగ్ మహిళా వ్యాపారుల ఎగ్జిబిషన్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ఐఎంసీ లేడీస్ వింగ్ తన ప్రతిష్టాత్మకమైన వుమెన్ ఆంట్రప్రెన్యూర్స్ ఎగ్జిబిషన్ 38వ ఎడిషన్‌ను హైదరాబాద్‌లో తొలిసారి విజయవంతంగా నిర్వహించింది. నోవోటెల్ హైదరాబాద్ కన్వెన్షన్ సెంటర్‌లో సెప్టెంబర్ 27%-%28 తేదీల్లో జరిగిన ఈ రెండు రోజుల వేడుకలో దేశం నలుమూలల నుండి వచ్చిన మహిళా వ్యాపారులు ఫ్యాషన్, ఆభరణాలు, లైఫ్‌స్టైల్, డిజైన్ రంగాల్లో తమ ప్రతిభను ప్రదర్శించారు. ఆకర్షణీయంగా జరిగిన ప్రారంభోత్సవానికి చీఫ్ గెస్ట్ శ్రీమతి బ్రహ్మణి నారా (ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్)హాజరై మహిళా వ్యాపార శక్తిని ప్రోత్సహించే ఈ వేదికను ప్రశంసించారు. గెస్ట్ ఆఫ్ ఆనర్ ప్రముఖ సినీ నిర్మాత శ్రీమతి స్వప్న దత్ చలాసాని తన సినీ ప్రయాణాన్ని పంచుకుంటూ మహిళల సృజనాత్మకతను మెచ్చుకున్నారు.ఐఎంసి లేడీస్ వింగ్ అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి రావు మాట్లాడుతూ నా అధ్యక్షతా థీమ్ 'ఇవాల్వ్ టు ఎక్సెల్'. అంటే మనం నిలిచిపోవడం ద్వారా కాదు, నేర్చుకోవడం, మార్పుకు తగినట్టు మలచుకోవడం, పైకి ఎదగడం ద్వారానే అసలైన అభివృద్ధి సాధ్యమవుతుంది. ఈ ఎగ్జిబిషన్ అదే స్ఫూర్తిని ప్రతిబింబిస్తోంది"అని పేర్కొన్నారు. "పెర్ల్ సిటీ"గా ప్రసిద్ధి చెందిన హైదరాబాద్‌లో ఈ ఎగ్జిబిషన్ ప్రథమ ప్రదర్శన, మహిళా వ్యాపారులకు కొత్త అవకాశాలను సృష్టిస్తూ స్ఫూర్తినిచ్చింది.

# అమ్మవారి ఆశీస్సులు అందరి మీద ఉండాలి ఎమ్మెల్యే గాంధీ



హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : దసరా పర్వదినం పురస్కరించుకొని శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని మదీనగూడ రామకృష్ణ నగర్ కాలనీలో అమ్మవారి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రి వేడుకలు ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని, అమ్మవారి ఆశీస్సులతో శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలందరూ సుఖ సంతోషాలతో శాంతి సౌభాగ్యాలతో జీవించాలని ఎమ్మెల్యే గాంధీ ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,దాత్రి నాథ్ గౌడ్, జర్నలిస్ట్ సురేష్ , ప్రసాద్ రెడ్డి, డాక్టర్ ఎమ్మెస్ శ్రీనివాస్ రెడ్డి, కాంతి రాజు,హరికృష్ణ కృష్ణారావు బాదం సురేష్ రెడ్డి బ్రహ్మారెడ్డి చంద్రసేనారెడ్డి కేశవరెడ్డి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గా మాత అమ్మవారిని దర్శించుకున్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ తారానగర్, ఓల్డ్ లింగంపల్లి లలో హనుమాన్ యూత్ అసోసియేషన్ మెంబర్స్ భక్తులు ఏర్పాటు చేసిన శ్రీ దుర్గా మాత అమ్మవారిని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ స్థానిక నాయకులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, ఎస్ ఎల్ విడిసి ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, గోవర్ధన్ గౌడ్, కసిరెడ్డి భాస్కర్ రెడ్డి, పురం విష్ణువర్ధన్ రెడ్డి, అఖిల్, వినయ్, రేవంత్ రాజ్ ముదిరాజ్, భరత్ గౌడ్, కిరణ్ యాదవ్, రేవంత్, సాయి గౌడ్ హనుమాన్ యూత్ అసోసియేషన్ మెంబర్స్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్.ఆర్.సి. కార్యాలయంలో ఘనంగా దసరా శ్రీదుర్గాపూజ-బతుకమ్మ వేడుకలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ఃనాంపల్లి గృహకల్పలోని రాష్ట్ర మానవ హక్కుల కమీషన్ కార్యాలయంలో శనివారం దేవి నవరాత్రి,శ్రీదుర్గామాత పూజ,బతుకమ్మ కార్యక్రమాలతోపాటు అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కమీషన్ మహిళా సిబ్బంది ప్రత్యేకంగా బతుకమ్మ సంబరాలను ఎంతో ఆనందోత్సవంతో జరుపుకున్నారు. ఈకార్యక్రమం డిప్యూటీ రిజిస్ట్రార్ కమ్ పి.ఎస్.టు చైర్‌పర్సన్ బి.వి.ఎ. విజయ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ సహాబుద్దీన్,పి.ఆర్.ఓ. పి. శ్రీనివాసరావు,డి.ఎస్.పి. శ్రీరాములుతోపాటు గెజిటెడ్,నాన్ గెజిటెడ్ అధికార,సిబ్బంది పాల్గొన్నారు.

## కొండా లక్ష్మన్ బాపూజీ జీవిత చరిత్రను పాఠ్యాంశ పుస్తకాలలో చేర్చాలి

- బిసిలు కొండా లక్ష్మన్ బాపూజీని ఆదర్శంగా తీసుకొని రాజకీయంగా ఎదగాలి
- బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్‌కుమార్ యాదవ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃతొలిదశ తెలంగాణ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జీవిత చరిత్రను పాఠ్యాంశ పుస్తకాలలో చేర్చాలని బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్‌కుమార్ యాదవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ దాసరి అజయ్‌కుమార్‌యాదవ్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మొట్ట మొదటి సారిగా మంత్రి పదవికి రాజీనామా చేసిన గొప్ప నాయకుడు అన్నారు. బిసిలు కొండా లక్ష్మణ్ బాపూజీని ఆదర్శంగా తీసుకొని రాజకీయంగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రిటైర్ట్ డి.ఈ.వో శివార్చక విజయ్‌కుమార్, బిసి జన చైతన్య వేదిక రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ బీంపల్లి శ్రీకాంత్, పలువురు బిసి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం
28 సెప్టెంబర్ 2025

## గంటన్నర పాటు గుండెను ఆపి.. శస్త్రచికిత్స - సంక్లిష్టమైన శస్త్రచికిత్సతో కాపాడిన కామినేని వైద్యులు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి:31 ఏళ్ల యువకుడికి అత్యంత అరుదైన, తీవ్రమైన గుండె సమస్యలు వచ్చాయి. గుండె కవాటంలో లీకేజిలు ఏర్పడడంతో పాటు బృహద్ధమని విపరీతంగా సాగిపోయింది. లీకేజి కారణంగా రక్తం శరీరంలోని ఇతర భాగాలకు వెళ్లకుండా తిరిగి గుండెలోకే వచ్చేస్తోంది. దీంతో అతడికి కాళ్లు వాపులు, ఊపిరి అందకపోవడం లాంటి పలు సమస్యలతో ఇబ్బంది పడుతూ, తన రోజువారీ పనులు కూడా చేసుకోలేని పరిస్థితికి వచ్చారు. ఎల్బీనగర్ కామినేని ఆస్పత్రి వైద్యులు ప్రాణదానం చేశారు. అది కూడా ఏకంగా గంటన్నర పాటు గుండెను ఆపేసి, దాని బదులు మిషన్ సాయంతో గుండె పని కొనసాగిస్తూ శస్త్రచికిత్స చేశారు. అతడికి వచ్చిన సమస్య, చేసిన చికిత్స వివరాలను ఆస్పత్రికి చెందిన కన్సల్టెంట్ కార్డియోథొరాసిక్, వాస్క్యులర్ సర్జన్ డాక్టర్ రిషిత్ బత్తిని తెలిపారు. 'ఆ యువకుడికి గుండె కవాటంలో లీకేజీల కారణంగా రక్తం చాలావరకు మళ్లీ గుండెలోకి వచ్చేస్తుంది. 3 సెంటీమీటర్లు ఉండాల్సింది ఏకంగా 6 సెంటీమీటర్లు ఉంది. దాన్ని అలాగే వదిలేస్తే పగిలిపోవడం గానీ, లేదా చీలిపోవడం గానీ జరిగే అవకాశం ఉంటుంది. అప్పుడు రోగి బతికే అవకాశం చాలా తక్కువ. వీటన్నింటికీ తోడు అతడికి గుండెగోడల మధ్య పెద్ద రంధ్రం (వీఎస్డీ) ఉంది. శస్త్రచికిత్సలో ముందుగా రోగి బృహద్ధమనిని పూర్తిగా తీసేసి కృత్రిమ వాల్వు అమర్చాం. దాంతోపాటు పైకివెళ్లే ధమనిని కూడా మార్చాం. అక్కడ కృత్రిమ వాల్వ్ ఏర్పాటుచేశాం. ఇంకా, బృహద్ధమని మూలాన్ని కూడా పునర్నిర్మించి, గుండెలో ఇతర లోపాలను కూడా సరిచేశాం. అవన్నీ చేసిన తర్వాత రక్తనాళాలను కూడా మళ్లీ రీప్లాంట్ చేశాం. ఇదంతా చాలా సంక్లిష్టమైన శస్త్రచికిత్స. ఎందుకంటే, బృహద్ధమని 6 సెంటీమీటర్లకు సాగిపోవడం వల్ల అది బాగా పల్చబడిపోతుంది. ఇలాంటి సమస్యలు 30–50 సంవత్సరాల మధ్య వయసులో వస్తుంటాయి. అది కూడా 10–15 వేల మందిలో ఒక్కరికి మాత్రమే వస్తుంది. సరైన సమయానికి గుర్తించి శస్త్రచికిత్స చేయకపోతే వాల్వు పగిలిపోయే ప్రమాదం ఉంటుంది. ఈ శస్త్రచికిత్స చేయకముందు అతడి గుండె పనితీరు 20–30% కు పడిపోయింది. చేసిన తర్వాత 90%కు చేరుకుంది. చాలామందికి ఇలాంటి శస్త్రచికిత్సలో రక్తస్రావం ఎక్కువగా ఉంటుంది. కానీ ఈ కేసులో కనీసం ఒక్క యూనిట్ రక్తం కూడా ఎక్కించాల్సిన అవసరం రాలేదు. అంత సురక్షితంగా చేయగలిగాం. రోగి చాలా త్వరగా కోలుకున్నారు. ఐసీయూ నుంచి వార్డుకు మూడోరోజే మార్చేశాం. శస్త్రచికిత్స జరిగిన ఐదోరోజే డిశ్చార్జి చేశాం. ఈ శస్త్రచికిత్సలో చీఫ్ కార్డియాక్ అనెస్థెటిస్ట్ డాక్టర్ సురేష్ కుమార్, అనెస్థెటిస్ట్ డాక్టర్ రవళి, పెర్ఫ్యూజనిస్టులు డాక్టర్ పవన్, డాక్టర్ దుర్గ పాల్గొన్నారు"అని డాక్టర్ రిషిత్ బత్తిని వివరించారు. వరల్డ్ హార్ట్ డే 29 సెప్టెంబర్ ను ఈ సందర్భంగా కామినేని హాస్పిటల్స్ లో హార్ట్ చెకప్ క్యాంపును నిర్వహిస్తుంది. ఈ శిబిరం లో డాక్టర్ కన్సల్టేషన్ పై 30% మరియు ఇన్వెస్టిగేషన్స్ పైన 20 శాతం రాయితీ కలదు అని, ఈ సదుపాయం సెప్టెంబర్ 29 అక్టోబర్ 11 అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు.

## వారాహి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన దుర్గమ్మ తల్లి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ లో వెలసిన పురాతనమైనటువంటి శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో విజయదశమి మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆరవ రోజు వారాహీ అవతారంలో శనివారం దుర్గమ్మ తల్లి భక్తులకు దర్శనమిచ్చారు. ఓ పక్క ప్రసాదాలతో మంగళ తోరణాలు, మంగళ వాయిద్యాలతో అమ్మవారి యొక్క విజయదశమి వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుచున్నవి. ఈ సందర్బంగా శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం నందు అద్భుతమైనటువంటి శ్రీ వారాహీ పాసుపతం హోమం నిర్వహించారు. ఈ హోమంలో ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి, లీడర్ కొలన్ నరసింహారెడ్డి వారి ధర్మపత్ని పద్మమ్మలు పాల్గొని హోమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వారాహి అమ్మవారు వరాలు ఇచ్చు తల్లి అని, కోరిన కోరికలు తీర్చి అన్నిటా జయమును కలగజేసే తల్లి అని అన్నారు. ఆ వారాహి తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని దోషములన్ని తొలగిపోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొలన్ భద్రారెడ్డి, కడియాల ఇందిరా, శ్రీశైలం యాదవ్, గిరీష్ కుమార్ నిజాంపేట్ గ్రామ పెద్దలు గ్రామస్తులు భక్తులు భారీగా పాల్గొన్నారు.

## ఫ్లైఓవర్ నిర్మాణంపై శ్వేతపత్రం విడుదల చేయాలి

### మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు




నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఫ్లైఓవర్ నిర్మాణంపై శ్వేతపత్రం విడుదల చేయాలని మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం బాచుపల్లి ఫ్లైఓవర్ నిర్మాణ పనుల్లో జాప్యాన్ని, నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు ఆధ్వర్యంలో హరితవనం కాలనీ కమాన్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిర్మాణ పనులను వేగవంతం చేయడానికి, వివిధ డిపార్ట్మెంట్ల మధ్య సమన్వయం కొరకు ఒక స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. ఫ్లైఓవర్ పూర్తి చేయడానికి డెడ్ లైన్ విధించాలని, ఫ్లైఓవర్ ఉపరితలంపై నిర్మాణాలను పూర్తి చేయడానికి ముందే ఫ్లైఓవర్ కి రెండు పక్కల సర్వీస్ రోడ్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. ఫ్లైఓవర్ కి ఇరుపక్కల యూటర్ లను క్రాస్ రోడ్డుకు దగ్గరలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ అలసత్వం ఇలాగే కొనసాగితే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. కుండపోత వర్షంలో కూడా ఇంత భారీ ఎత్తున ప్రజలు పాల్గొనడం చూస్తుంటే ప్రజలు ఎంత విసిగిపోయారో అర్థం అవుతుందని అన్నారు. ప్రజల ఓర్పుని సహనాన్ని చేతకానితనంగా భావించొద్దని హెచ్చరించారు. ఈ నిరసనలో పాల్గొన్న బాచుపల్లి వాసులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ విజయలక్ష్మి సుబ్బారావు, బిజెపి నాయకులు సుబ్బారావు దాసి నాగరాజు, రచ్చ చక్రధర్, కొండమ నాయుడు, వివిధ కాలనీల అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## భక్తితో తలచి.. గజలక్ష్మిగా శారదాంబను కొలిచి



నల్లకుంట, మేజర్ న్యూస్: నల్లకుంటలోని శంకరమఠంలో శ్రీ శారదా శరన్నవరాత్రి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. శనివారం శారదాంబను గజలక్ష్మి రూపంలో అలంకరించి పలు విశేష పూజలు జరిపారు. సాయంత్రం బ్రహ్మశ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్యం దేవి భాగవతం పై ఆసక్తికరంగా ప్రవచించారు. అనంతరం జరిగిన నృత్య ప్రదర్శన కార్యక్రమం చూపరులను అమితంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో శంకరమఠం ధర్మాధికారి చింతలపాటి శ్రీనివాసమూర్తి, పలువురు ఆధ్యాత్మిక చింతనపరులు,కళాభిమానులు పాల్గొన్నారు.

## రాచకొండ మహిళా సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపిన సిపి

### -రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

### -పాల్గొన్న మహిళా పోలీస్ సిబ్బంది



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ సంబరాలు హస్తినాపురం పరిధిలోని జి.ఎస్.ఆర్ కాన్ఫరెన్స్ హాల్లో ఈరోజు ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ పండుగ సంబరాల సందర్భంగా పోలీసు మహిళా సిబ్బంది అందరూ కలిసిమెలిసి ఆడుతూ బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎల్బీనగర్ డిసిపి ప్రవీణ్ కుమార్, క్రైమ్ డిసిపి అరవింద్ బాబు, మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి, ఎస్ఓటి. డిసిపి రమణారెడ్డి, అడ్మిన్ డిసిపి ఇందిరా, డీసీపీ విమెన్ సేఫ్టీ ఉషా రాణి, సైబర్ క్రైమ్స్ డీసీపీ నాగలక్ష్మి, డీసీపీలు ట్రాఫిక్ మనోహర్, శ్రీనివాసులు, హెడ్ క్వార్టర్ డీసీపీ శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.



బోరబండ లోని భరత్ నగర్ లో సేవరేజ్ లైన్ కి సంబంధించిన 17.30 లక్షల వ్యయం తో చేపట్టే పనికి సంబందించి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించిన కార్పొరేటర్ బోరబండ మరియు మాజీ డిప్యూటీ మేయర్ జిహెచ్ఎంసి ఎండీ.బాబా ఫసియుద్దీన్ మరియు మొహమ్మద్ ముస్తఫా గారు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖమ్మం జిల్లా ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ బండారి అశోక్, బస్తీ అధ్యక్షులు సయ్యద్ కయ్యుమ్, ఖలీల్, వాహెద, బి పాషా, శెట్టి దేవేందర్ బాలరాజ్, మహేందర్ గౌడ్, జై భీమ్ యాదగిరి, బాలు, తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :రాష్ట్ర ప్రభుత్వం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జీవిత చరిత్రను భావితరాలకు తెలిసేలా పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని కొండా లక్ష్మణ్ బాపూజీ ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్ గుంటి నగేష్ కోరారు. శనివారం దివంగత కొండా లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా గుంటి నాగేష్ మాట్లాడుతూ, బాపూజి ప్రజా సేవకే జీవితం అంకితం చేశారని, ఆయన జీవితం తెలంగాణ సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు. తొలిదశ, మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి స్ఫూర్తి ప్రదాత కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు.గాంధీజీ సిద్ధాంతాలను ఆచరించి, అణగారిన వర్గాల అభ్యున్నతికి బాపూజీ కృషి చేశారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో చరణ్ దాసు ధనుంజయ, పెండెం నరసింహారావు , విజయ్ తదితరులు బాపూజికి నివాళులర్పించారు.

## పండుగల సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలి

### -ఫిలిం నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సంతోషం విజ్ఞప్తి



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: దసరా, దీపావళి పండుగల సందర్భంగా సొంత ఊర్లకు వెళ్ళే ముందు తప్పనిసరిగా భద్రతా చర్యలు తీసుకోవాలని ఫిలిం నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సంతోషం ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పండుగల సమయంలో దొంగతనాలు పెరిగే అవకాశాలు ఉన్నందున ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పౌరులకు సూచనలు: ఇంటి తలుపులకు సెంట్రల్ లాక్ సిస్టమ్, సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సార్లు అమర్చుకోవాలి. నగదు, బంగారం, వెండి ఆభరణాలు వంటి విలువైన వస్తువులను బ్యాంక్ లాకర్లో భద్రపరచాలి. వాహనాలను ఇంటి లేదా హాస్టల్ పార్కింగ్లో మాత్రమే నిలిపి, చక్రాలకు చైన్, సెంట్రల్ లాక్ అమర్చాలి. తలుపుల తాళాలు బయట కనపడకుండా కర్టెన్లు వేయాలి, కిటికీల తలుపులు బిగించి పెట్టాలి. ఇంట్లో కనీసం ఒక గదిలో లైట్ ఆన్ చేసి ఉంచాలి. ఇంటికి సీసీ కెమెరాలు అమర్చి, ఆన్లైన్ ద్వారా పర్యవేక్షణ కొనసాగించాలి. ఊరికి వెళ్తున్న విషయాన్ని అపరిచితులతో పంచుకోవద్దు. పత్రికలు, పాలప్యాకెట్లు ఇంటి ముందు గుమికూడకుండా ముందుగానే విక్రేతలకు చెప్పాలి. అనుమానాస్పద వ్యక్తులు కనబడితే వెంటనే డయల్ 100 లేదా ఫిలిం నగర్ పోలీస్ స్టేషన్ను సంప్రదించాలి. సొంత ఊర్లకు వెళ్లే ముందు పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని సూచించారు. దొంగతనాలను నివారిద్దాం అని ఇన్స్పెక్టర్ సంతోషం ప్రజలను పిలుపునిచ్చారు.

## వెటర్నరీ హాస్పిటల్ నూతన సూపరిండెంట్ గా డాక్టర్ సురేఖ



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : నారాయణగూడ సూపర్ స్పెషాలిటీ వెటర్నరీ హాస్పిటల్ నూతన సూప రిం డెంట్ గా డాక్టర్ సురేఖ బాధ్యతలను చేపట్టారు. శనివారం ఇంచార్జ్ సూప రిండెంట్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి నుంచి ఆమె బాధ్యతలను అందు కున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సర్జన్లో స్పెషలిస్ట్ గా ఉన్న తాను మూగజీవాలకు మెరుగైన సేవలందిస్తానన్నారు. సూపర్ స్పెషాలిటీ సేవలకు కేంద్రమైన ఈ హాస్పటల్ కు దూర ప్రాంతాల నుంచి ప్రజలు వస్తుంటారని అన్నారు. మాపై నమ్మకంతో ప్రజలు తెచ్చిన జీవాలకు ప్రాణాలు నిలపడం తమ బాధ్యతగా చెప్పారు. రాష్ట్రం మొత్తంలో ఉన్న ఏకైక సూపర్ స్పెషాలిటీ వెటర్నరీ హాస్పిటల్ ఇదేనని అన్నారు. తన సహచర డాక్టర్లతో కలిసి మూగ జీవా లకు సేవలను అందించడంలో హాస్పిటల్ ను మేటిగా నిలుపుతామని అన్నారు.

## బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అమలు హర్షణీయం

### తెలంగాణ సామాజిక చైతన్య వేదిక అధ్యక్షులు, హై కోర్టు న్యాయవాది నర్రి స్వామి



వనస్థలిపురం,మేజర్న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బిసి రిజర్వేషన్ అమలు చేస్తామనడం దానికి అనుగుణంగా జి.ఓ 09 విడుదల చేయడం హర్షించదగ్గ విషయమని అందుకు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలంగాణ సామాజిక చైతన్య వేదిక అధ్యక్షుడు, హై కోర్టు న్యాయవాది నర్రి స్వామి తెలిపారు. రిజర్వేషన్ల అమలు అనేది మాలాంటి సామాజిక సంఘాలు, ఉద్యమ సంఘాలు, గత 20 సంవత్సరాలుగా పోరాడుతున్నామని దాని ఫలితంగానే నేడు రిజర్వేషన్లు అన్నారు. రిజర్వేషన్ల అమలు కోసం తెలంగాణ సామాజిక చైతన్య వేదిక చేసిన పోరాటానికి ఫలితం దక్కిందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి బిసి సోదరులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ప్రజా ప్రతినిదులుగా ఎదగాలని, బడుగుల సంక్షేమం కోసం ముందుకు సాగాలని ఈ సందర్భంగా నర్రి స్వామి ఆశాబావం వ్యక్తం చేశారు.

# ట్యాంక్ బండ్ వద్ద ఘనంగా బతుకమ్మ కార్నివల్

## బతుకమ్మ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ హమ్మద్







హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (%ఎవీణూ%) రాష్ట్రవ్యాప్తంగా సెప్టెంబర్ 21 నుండి 30, 2025 వరకు జరుగుతున్న బతుకమ్మ వేడుకలలో భాగంగా ఈ సాయంత్రం ట్యాంక్ బండ్ వద్ద రంగులారంగుల బతుకమ్మ కార్నివల్‌ను ఘనంగా నిర్వహించింది.

కార్నివల్‌తో ట్యాంక్ బండ్ మొత్తం రంగులు, సంగీతం, ఆనందంతో నిండిపోయి, పౌరులు మరియు సందర్శకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సాంప్రదాయ దుస్తుల్లో మహిళలు, బాలికలు బతుకమ్మలు ఆడి, జానపద గీతాలు పాడి, సాయంత్రాన్ని మరింత ఉత్సాహవంతంగా మార్చారు. సాయంత్రం 5 గంటల నుండి ట్యాంక్ బండ్ ప్రాంతం మొత్తం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఒకే చోట సంప్రదాయం, వంటకాలు, కళ, ఉత్సవాలు కలిసిపోయాయి.

ప్రధాన ఆకర్షణగా బతుకమ్మ ర్యాలీ నిర్వహించగా, హుస్సేన్ సాగర్‌లో తేలియాడిన బతుకమ్మ అందరినీ ఆకట్టుకుంది. ఆహార స్టాళ్లలో తెలంగాణ ప్రత్యేక వంటకాలు వడ్డించగా, గాజుల తయారీ, మెహందీ, బతుకమ్మ తయారీ వంటి కార్యకలాపాలు మహిళలు, పిల్లలను అలరించాయి. స్థానిక కళాకారులు తమ కళలను ప్రదర్శించగా, టోంగ రైడ్లు పాతకాలపు శోభను జోడించాయి. జానపద గేయాలు, నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. పచ్చదనానికి ప్రాధాన్యం కల్పిస్తూ మొక్కలను కూడా పంపిణీ చేశారు.

అందంగా అలంకరించిన బతుకమ్మలను మోసుకుంటూ, పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ వచ్చిన మహిళల దృశ్యం ప్రత్యేకంగా నిలిచింది. వారి ఆనందభరితమైన పాల్గొనడం పండుగ విజయవంతమయ్యేలా చేసింది.

## కేసీఆర్ పాలనలోనే బతుకమ్మకు ప్రత్యేక గుర్తుంపు

– మాగంటి సునిత –5000 మందికి బతుకమ్మ కానుకల పంపిణి



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. తెలంగాణ ఆడపడుచులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే బతుకమ్మ పండగకు కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వంలో దేవవిదేశాలలో ప్రత్యేక గుర్తింపు లభించిందని మాగంటి గోపీనాథ్ సతీమణి, ఆ పార్టీ జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి సునితా మాగంటి తెలిపారు. బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగ ఎస్పీఆర్‌హిల్స్‌లో గల ప్లేగ్రౌండ్‌లో శనివారం ఏర్పాటు చేసిన వేడుకల్లో ఎంఎల్‌సీ రవిందర్ రావుతో కలిసి సునిత ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మహిళలతో కలిసి బతుకమ్మ సంబురాలు జరుపుకున్న అనంతరం ఆమే మాట్లాడుతూ తెలంగాణ సాధించి మన సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచ దేశాలకు పరిచయం చేసిన నాయకుడు కేసీఆర్ అని గుర్తు చేశారు. కులమతాలకతీతంగ అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలన్న తపనతో గత 9 యేండ్లు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడంతో పాటు వాటి అమలుకు తగిన నిధులు కేటాయించి పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన బీఆర్ఎస్ పార్టీకి మనమంతా తోడుగా నిలువాల్సిన సమయం వచ్చింది. తమ ఇంటి సభ్యులుగా భావించి మీ నాయకులు దివంగత మాగంటి గోపీనాథ్ ఆశయసాధనకు కృషి చేయడానికి మీ ముందుకు వస్తున్నాను. ఆయనను ఎలా ఆదరించారో ఈ ఎన్నికల్లో గెలిపించి నన్నూ ఆశీర్వధించాలని మహిళలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయుకురాలు పావని గౌడ్, లావణ్య, మాగంటి గోపీనాథ్ కుమార్తెలు అక్షర, దిశిర, స్థానిక నేతలు కొండాపురం నాగరాజు, వినోద్ కుమార్ గౌడ్, కేఎన్.రెడ్డి, అరుణ్, బషీర్, అబ్దుల్ ఘని, రాఖేష్ , సురేందర్, లింగరాజు, ప్రసాద్, కుమార్, దనుజ, స్రవింతి, సుజాత, రామాదేవి, వసిమా బేగం

# తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రతిబింబించేదే బతుకమ్మ

## తెలంగాణ సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ ఏనుగు నరసింహా రెడ్డి





రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 27 : బతుకమ్మ తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రతిబింబిస్తుందని తెలంగాణ సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ ఏనుగు నరసింహా రెడ్డి అన్నారు. భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో, రెడ్డి సేవా సమితి నిర్వహణలో రవీంద్రభారతిలో ఏడవ రోజు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళలు, యువతులు సాంప్రదాయ వేషధారణలో పాల్గొని బతుకమ్మ చుట్టూ ఆడుతూ, పాడుతూ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలతో రవీంద్రభారతి ప్రాంగణం పూల తోటలా మారింది. సాంప్రదాయ గీతాలు, వాయిద్యాల మేళవింపుతో బతుకమ్మ వేడుకలను మరింత వైభవంగా నిర్వహించారు.

కార్యకరమానికి ముఖ్య అతిథిగా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ ఏనుగు నరసింహా రెడ్డి పాల్గొని బతుకమ్మ పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోందని, భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న వేడుకలు తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రతిబింబిస్తున్నాయని పేర్కొన్నారు.



# వెంకటేష్‌కు కళా నటరత్న పురస్కారం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కూకట్ పల్లిలోని భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో సినీమా, సీరియల్స్, నాటక రంగంలో విశేష సేవలందించిన కళాకారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గత 26 సంవత్సరాలుగా సినిమా సీరియల్స్ నాటక రంగంలో విశేష సేవలు అందించిన వెంకటేష్ ను నిర్వాహకులు కళా నట రత్న పురస్కారం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా కటారి సత్యనారాయణ, గుంపుల సుదర్శన్, ముఖ్య అతిథులుగా పుచ్చా సాంబ శివా రెడ్డి, బి వి కాటం రాజు, శ్రీనివాస్ లు హాజరై ఏ. వెంకటేష్ ను కళా నట రత్న పురస్కారం అందజేసి పుష్పగుచ్చాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత వెంకటేష్ మాట్లాడుతూ నాకు మొదటి నాటక గురువులు టి రాజబాబు, బాబురాజు లు అన్నారు. నన్ను 1999 లో బొబ్బిలి యుద్ధం అనే నాటకం ద్వారా పరిచయం చేసి తరువాత ఎన్నోనాటకాలల్లో నన్ను ప్రోత్సహించారన్నారు. 26 సంవత్సరాలుగా ఎన్నో నాటికలు, నాటకాలు, సీరియల్స్, సినిమాలు చేస్తూనే వున్నానన్నారు. ఇన్ని సంవత్సరాలుగా ఈ నాటక రంగంలో ఉన్నానంటే నా మొదటి గురువు రాజబాబు ప్రోత్సాహమే అన్నారు. తనకు "కళా నట రత్న పురస్కారం " అందజేసి నన్ను ఆశీర్వదించిన నిర్వాహకులకు, గౌరవ అతిథులకు, ముఖ్య అతిథులకు హృదయ పూర్వక ధన్యవాదలు తెలియజేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో సినీ, నాటక రంగానికి చెందిన పలువురు కళాకారులు, సినీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చాలి : గుంటి నగేష్



హైదరాబాద్, మేజర్ న్యూస్:రాష్ట్ర ప్రభుత్వం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జీవిత చరిత్రను భావితరాలకు తెలిసేలా పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని కొండా లక్ష్మణ్ బాపూజీ ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్ గుంటి నగేష్ కోరారు. శనివారం హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో జరిగిన దివంగత కొండా లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా గుంటి నగేష్ మాట్లాడుతూ కొండ లక్ష్మణ్ బాపూజి ప్రజా సేవకే జీవితం అంకితం చేశారని, ఆయన జీవితం తెలంగాణ సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు. తొలిదశ, మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి స్ఫూర్తి ప్రదాత కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు.
గాంధీజీ సిద్ధాంతాలను ఆచరించి, అణగారిన వర్గాల అభ్యున్నతికి బాపూజీ
కృషి చేశారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో చరణ్ దాసు ధనుంజయ, పెండెం నరసింహారావు, విజయ్ తదితరులు బాపూజికి నివాళులర్పించారు.

## టీటీడీ కమిటీలో అవకాశం లభించడం ఆనందంగా ఉంది : నేమూరి శంకర్ గౌడ్



ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. భారతదేశ ప్రజలు అత్యంత భక్తితో కొలిచే తిరుమల వెంకటేశ్వర స్వామికి సేవ చేసే అవకాశం లభించడం నా అదృష్యంగా భావిస్తున్నాని జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జ్ నేమూరి శంకర్ గౌడ్ ఆనందం వ్యక్తం చేశారు. స్వరాజ్‌నగర్‌లో గల శ్రీ హరిహర పుత్ర దేవాలయంలో సతీసమేతంగ అమ్మవారికి పూజలు నిర్వహించిన అనంతరం శంకర్ గౌడ్ మాట్లాడుతూ టీటీడీ లోకల్ అడ్వైజరీ కమిటీ సభ్యునిగా ప్రమాణస్వీకారం చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని నేడు అమ్మవారికి తమ మోక్కులు తీర్చుకోవడం జరిగింది. నా పదవికి తగిన న్యాయం చేస్తు భక్తులకు తమ వంతు సేవ చేయాలన్న దృష్టితో ముందుకు వెల్తున్నాని తెలిపారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



హైదరాబాద్, మేజర్ న్యూస్: వైద్య శిబిరం నిర్వహించగా వైద్య శిబిరంలో రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని రిచ్మండ్ విల్లాస్ అధ్యక్షుడు ఇంద్ర ప్రకాష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు నిస్వార్ధంగా వైద్య సేవలు ఉచితంగా అందించడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్లను అభినందించారు. కార్యక్రమంలో చిరంజీవి, రమాదేవి, మురళీధర్, భాస్కర్ రెడ్డి, రాజశేఖర్, రిటైర్డ్ డిసిపి అంజద్ ప్రభాకర్ రెడ్డి, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.